ప్రజాశక్తి

శుక్రవారం 5 సెప్టెంబర్ 2025 పేజీలు 8

తూర్పుగోదావరి కాకినాడ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ

ఎరువు అందదు... పంట పండదు

- యూరియా కోసం అవే తిప్పలు
- కొరత లేదంటున్న అధికారులు
- క్షేత్ర స్థాయిలో భిన్నమైన పరిస్థితులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి, పిఠాపురం

రాష్ట్రంలో ఎరువుల కొరత లేదని ముఖ్యమంత్రి స్థాయి నుంచి స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల వరకూ చెప్పుకొస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితులను పరిశీలిస్తే ఎరువుల కొరత వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అవసరానికి తగిన ఎరువు అందుబాటులో లేక కాళ్లరిగేలా తిరుగుతున్నామని చెబుతున్నారు. ఎన్నడూ లేని విధంగా ఈ సారి యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనేక తిప్పలు పడి దొరికినా సరిపడా యూరియా వేయలేకపోతున్నామని తెలిపారు. బ్లాక్‌లో కొనుగోలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని, అధిక ధరకు కొనుగోలు చేస్తున్నామని అనేకమంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయివేటు డీలర్లు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ అవసరం లేకున్నా పురుగుల మందులను కొనుగోలు చేస్తేనే యూరియా ఇస్తామంటూ లింక్ పెడుతున్నారని తెలిపారు.

అందుబాటులో అవసరమైన ఎరువులు : కలెక్టర్

అన్ని రకాల పంటలకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయని కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి తెలిపారు. ఈ ఏడాది ఆగష్టు వరకు 18,061 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా 18,863 మెట్రిక్ టన్నులు సరఫరా చేశామన్నారు. ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 1114 టన్నులు, సొసైటీల వద్ద 162, రైతు సేవ కేంద్రాలలో 648 మొత్తంగా 2,140 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఎరువుల సమస్య ఉంటే జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఫోన్ 8331056509కు తెలియజేయాలని తెలిపారు.

కలెక్టర్ కొరత లేదని చెబుతుంటే రైతులు మాత్రం భిన్నంగా మాట్లాడుతున్నారు. గత 2లో..

కాళ్లరిగేలా తిరుగుతున్నాం...

ఐదు ఎకరాలు కౌలుకు సాగు చేస్తున్నాను యూరియా లేక ఎకరాకు బస్తా చొప్పున ప్రస్తుతం డిఏపి వేసి ఊరుకున్నాను. ఎక్కడికి వెళ్లినా యూరియా లేదు అని బదులిస్తున్నారు. అన్ని షాపులు తిరిగి వచ్చాను. యూరియా లేక పంట దుబ్బు కట్టడం లేదు. ఏపుగా పెరగకపోవడంతో నష్టపోయే అవకాశం ఉంది.

- కొయ్య రామకృష్ణ, రైతు, రాపర్తి

డిఎపితో సరిపెట్టాను..

నాలుగు ఎకరాల సొంత భూమిలో వరి పంట వేశాను. 25 రోజుల క్రితం నాట్లు వేశాను. యూరియా దొరక్కపోవడంతో డిఎపితోనే సరి పెట్టాను. ఎవరి దగ్గరికి తిరిగినా యూరియా లేదని అంటున్నారు. సచివాలయ సిబ్బంది సమాధానమే చెప్పడం లేదు. యూరియా ఉంటేనే పంట సక్రమంగా పండుతుంది.

- వీరంరెడ్డి చిన్నారావు, రైతు, రాపర్తి,

రైతుల కష్టాలు కనపడట్లేదా...

యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి కనిపించకపోవడం శోచనీయం. గతంలో వ్యవసాయమే దండగ అంటూ ముఖ్యమంత్రి చెప్పుకొచ్చారు. ఇప్పుడు యూరియా అవసరం లేనట్టు మాట్లాడుతున్నారు. యూరియా కొరత లేకపోతే పనులన్నీ మానుకుని రైతులు ఎందుకు పడిగాపులు కాస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి.

- కొప్పన రాంబాబు, రైతు, ఒమ్మంగి, ప్రత్తిపాడు

600 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలో మలకపల్లి గ్రామంలో గురువారం భారీ స్థాయిలో గంజాయి పట్టుబడింది. తమిళనాడు రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఇన్నోవా కారులో 600 కేజీల గంజాయి తరలిస్తున్నారని విశాఖ జోనల్ యూనిట్ నార్కో టెక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులకు సమాచారం అందింది. వారు కారును వెంబడిస్తూ వచ్చారు. కొవ్వూరు టోల్ ప్లాజా వద్ద కూడా కారు తప్పించుకుని పక్కదారి పట్టి తాళ్లపూడి మండలం మలకపల్లికి చేరకుంది. అక్కడ పోలీసులు కారును పట్టుకున్నారు. కారులో ముగ్గురు ప్రయాణిస్తుండగా ఇద్దరు నిందితులు పరారయ్యారు. పట్టుబడ్డ వ్యక్తిని మహా రాజ్యంగా గుర్తించారు. విచారణ నిమిత్తం తాళ్లపూడి పోలీస్ స్టేషన్ తీసుకెళ్లారు. అనంతరం మరింత సమాచారం సేకరించినందుకు రాజమహేంద్రవరం తరలించారు. ప్రశాంతతకు నిలయంగా ఉన్న తాళ్లపూడి మండలంలో గంజాయి పట్టుబడిందనే వార్త కలకలం రేపింది.



దళితులపై దాడి

డిసిఎం ఇలాకాలో మరో ఘటన

ప్రజాశక్తి - పిఠాపురం

డి ప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ ఇలాకాలో దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా గురువారం మండలంలోని బి.కొత్తూరులో వినాయక శోభాయాత్రను నిర్వహిస్తున్న దళితులపై గ్రామ పెత్తందారీ సామాజికవర్గానికి చెందిన యువకులు బాణసంచా బాంబులు విసురుతూ కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ఎందుకు తమపై బాంబులు వేస్తున్నారని ఎస్‌సి యువకులు వారిని ప్రశ్నించారు. దీంతో పెత్తందారీ వర్గానికి చెందిన కొందరు కర్రలతో వచ్చి దళితులపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ఈ దాడిలో ఎస్‌సి యువకులు గాయపడ్డారు. ప్రస్తుతం వీరు స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి అవుట్‌పోస్టు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పెత్తందారీవర్గానికి చెందిన పెద్దలు కేసు లేకుండా రాజీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా భారతి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఎ పి కార్పొరేషన్ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా మొసలపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నా య కు రా లు మట్టపర్తి భారతిని నియమిస్తూ ప్రభుత్వం నుం చి ఉత్తర్వులు వచ్చాయి. మండల తెలుగు మహిళ ఉపా ధ్యక్షురాలుగా, మండల, జిల్లా శాఖలో వివిధ పదవులు చేపట్టి పార్టీ అభివృద్ధికి ఆమె కృషి చేశారు. ఆమె కృషికి గుర్తింపుగా అధిష్టానం రాష్ట్ర డైరెక్టర్‌గా నియమించింది. తన నియామ కానికి కృషి చేసిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, కార్మిక శాఖ మంత్రి సుభాష్, పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, ఎంపీ హరీష్, నియోజవర్గ, మండల నాయ కులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కొబ్బరి అను సంబంధ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. భారతి నియామకంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శు భాకాంక్షలు తెలిపారు.

రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా అన్నపూర్ణ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్‌గా ద్రాక్షారామానికి చెందిన పెంకే అన్నపూర్ణను ఎంపిక చేశారు. ఈ మేరకు అన్నపూర్ణకు పలువురు అభినందనలు తెలియజేశారు. బిసి సెల్ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణను రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్‌గా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ డైరెక్టర్ గోపవరానికి చెందిన రైతు నాయకుడు అయితాబత్తుల ఉమామహేశ్వరరావు నియమితులయ్యారు. ఆయన గురువారం నియామకపత్రాలు అందుకున్నారు. తనను ఈ పదవిలో నియమించిన సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్, ఎంఎల్ఎలు అయితాబత్తుల ఆనందరావు, గిడ్డి సత్యనారాయణ,పంతం నానాజీ, దేవ వరప్రసాద్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన భవన నిర్మాణానికి విరాళం

ఆత్రేయపురం : వాడపల్లి వెంకన్న ఆలయ శ్రీనివాస ప్రాంగ ణంలో నిర్మిస్తున్న వకుళ మాత అన్నదాన భవన నిర్మాణానికి గురువారం నర్సీపట్నంకు చెందిన కల్లా శేషుకుమారి, శ్రీ సత్యసాయి పవన్, వారి కుటుంబ సభ్యు లు రూ.1,00116 ఆలయ డిసి నల్లం సూర్య చక్రధరావుకు అందజేశారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న దళిత, ప్రజాసంఘాల నాయకులు

విద్వేషాలను రెచ్చగొడుతున్న వారిపై చర్యలకు డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో కుల విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు డిమాండ్ చేశారు. గురువారం తులసిరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొందరు కుల అహంకారాన్ని ప్రదర్శిస్తున్నారని, అలాంటి వారినీ ఫ్లెక్సీ ప్రింటింగ్ యాజమాన్యం కూడా ప్రోత్సాహి స్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయడం లేదు. అందుచేత వివిధ రూపాల్లో కుల విద్వేషాలు సృష్టించే వారిపైనా, అలాంటి కొటేషన్లు ముద్రించే వారిపైన చట్ట పరమైన చర్యలు తీసుకొని, ఇలాంటి సంఘ టనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. కార్యక్రమంలో డేవిడ్ అంబేద్కర్, సాపే రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

ఐరన్ తరలిస్తున్న ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన జట్టు కార్మికుడు మేడిశెట్టి గోవింద్ కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించి, కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి సిఐటియు జిల్లా అధ్యక్షుడు జి.దుర్గా ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో బొబ్బరలంక - పల్లంకురు ఏటిగట్టు పరిధిలోని కుండలేశ్వరం వైరు వద్ద ఇటీవల ఇరిగేషన్ డామ్ నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. అక్కడ మిగిలి ఉన్న ఐరన్‌ను గురువారం నిర్మాణ సంస్థ (జిఎస్ఆర్ఎస్సికెసిఏజెన్సీ) కి చెందిన ట్రాక్టర్‌పై మురమళ్లకు ఐరన్ అధిక లోడు వేసి తరలిస్తుండగా ప్రమాదం సంభవించి జట్టు కార్మికుడు గోవింద్ అక్కడికక్కడే మృతి చెందాడు. కాంట్రాక్ట్ సంస్థ సరైన జాగ్రత్తలు తీసుకోపోవడం వల్లే యానాంకు చెందిన గోవింద్ మృతి చెందాడని దుర్గా ప్రసాద్ ఆరోపించారు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారని, మృతుడి సంపాదన పైనే కుటుంబం ఆధారపడి ఉందన్నారు. మృతుని కుటుంబానికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, లేని పక్షంలో సంస్థ కార్యాలయం ఎదుట అందోళన చేపట్టి పోరాటం చేస్తామని దుర్గాప్రసాద్ హెచ్చరిం చారు

సిసి రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి - ఆలమూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల కార్యాల యాల మధ్య జరుగుతున్న సిసి రోడ్ల నిర్మాణాలను ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో కలసి పంచాయతీరాజ్ ఎఇ డి.వీరభద్రరావు పరిశీలించారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు అర్జున్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

ఉద్యమాల ఫలితంగానే సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి - రావులపాలెం

ఉద్యమాల ఫలితంగా సమస్యల పరిష్కరించు కోగలిగామని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కృష్ణవేణి అన్నారు. మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో కొత్తపేట ప్రాజెక్ట్ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ మహాసభ నిర్వహించారు. గురువారం స్థానిక అంగన్‌వాడీ సెంటర్లలో జరిగిన సమావేశంలో కృష్ణవేణి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యమాల స్ఫూర్తితోనే జీతాలు కూడా పెంచుకొనే విధంగా యూని యన్ పిలుపుతో ముందడగు వేయాలన్నారు. అలాగే మినీ అంగన్‌వాడీలను మెయిన్ సెంటర్లగా జిఒ సాధించుకున్నామన్నారు. మట్టి ఖర్చులు జిఒ కూడా సాధించు కోగలిగామని అన్నారు.అనంతరం ప్రాజెక్ట్ పరిధిలో గల 11సెక్టార్లకు ప్రతినిధులను ఎంపిక చేసి ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్‌లు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ చేసిన సిహెచ్ఒ సత్యవతికి సత్కారం

చేసిన సేవలతోనే గుర్తింపు

ప్రజాశక్తి - మామిడికుదురు

విధి నిర్వహణలో సేవలందించిన వారికి ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుందని వైద్యాధికారి డాక్టర్ ఇంజేటి జాన్‌లెవి పేర్కొన్నారు నగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత నెలలో ఉద్యోగ విరమణ చేసిన సిహెచ్ఒ కోడూరి సీతా సత్యవతిని గురువారం పిహెచ్‌సి ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. నాలుగున్నర దశాబ్దాల కాలంలో వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలందిస్తూ పలువురి మన్ననలు పొందారని, అత్యున్నత పురస్కారాలు అందుకున్నారని పలువురు ఆమె సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ బల్ల నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

చొప్పెల్ల పిహెచ్‌సి ఆధ్వర్యంలో వైద్యాధికారులు ఎన్.లక్ష్మీ స్నేహ, డాక్టర్ అనంత రామకృష్ణల పర్యవేక్షణలో జాతీయ నేత్రదాన పక్షోత్సవాల అవగాహనా ర్యాలీ గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో హెల్త్ విస్తరణ అధికారి జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్లు, సూపర్‌వైజర్లు ఎఎన్ఎంలు ఆశాలు పాల్గొన్నారు.

దోమల నిర్మూలనకు చర్యలు

ప్రజాశక్తి - మామిడికుదురు

లూటుకుర్రు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ కె.సత్యవతి ఆధ్వర్యంలో మాకనపాలెంలో గురువారం సర్పంచ్ మద్దాల బాబురావు పర్యవేక్షణలో దోమల నిర్మూలనకు చర్యలు చేపట్టారు. దోమ లార్వాను అరికట్టుటకు నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లోనూ, మురికిగుంటలలోనూ ఎబెట్ స్ప్రే చేయించామని హెల్త్ అసిస్టెంట్ ఉమామహేశ్వరారవు తెలిపారు.

మహిళా సంక్షేమానికి అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి - మామిడికుదురు

మహిళల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని పి.గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అన్నారు స్థానిక మండల పరిషత్ కార్యా లయం వద్ద గురువారం 23 డ్వాక్రా సంఘాలకు మంజూరైన రూ.2.30 లక్షల చెక్కులను ఎంఎల్ఎ పంపిణీ చేశారు. కార్యక్ర మంలో నగరం ఎఎంసి ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, నగరం సర్పంచ్ జాలెం రమణకుమారి తదితరులు పాల్గొన్నారు

నిధులు మంజూరు చేయాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

మండల పరిషత్ కార్యాలయానికి రావలసిన పెండింగ్ నిధులు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎంపిటిసి సభ్యులు గురువారం స్థానిక కుదురు మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ, ఎంపిపి కుసుమ వనజ కుమారీలకు అందజేశారు కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుల సమాఖ్య అధ్యక్షుడు నెల్లి దుర్గాప్రసాద్, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

ఎరువు అందదు.. పంట పండదు...

(మొదటి పేజీ తరువాయి)

ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది యూరియా కొరత తీవ్రంగా ఉందంటున్నారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి క్షేత్రస్థాయిలో పరిశీలన జరపగా రైతులు యూరియా కొరతపై స్పందించారు. ఎవరిని కదిపినా ఎరువుల ఇబ్బందులపై ఆవేదన వెల్లగక్కారు. 'నా కుటుంబంతో కలిసి 23 ఎకరాలు కౌలుకి సాగు చేస్తున్నాం. నాట్లు వేసి 25 నుంచి 30 రోజులు పూర్తయింది. మొదట్లో కొంతమేర మాత్రమే యూరియా వేయగలిగాం. రెండోసారి వేయడానికి ఎక్కడా దొరకడం లేదు. బ్లాక్‌లో అమ్మకాలు జరుపుతున్నారు. రూ.270 ఉన్న బస్తా రూ.400 పైనే వెచ్చించి మొదట్లో కొనుగోలు చేశాను. నాలాగే అనేకమంది ఇబ్బందులు పడుతున్నారు' అని రైతు సాధనాల సత్తిబాబు వాపోయాడు. తాను 20 ఏళ్లుగా యూరియాను వేస్తున్నానని, ఎన్నడూ యూరియా కోసం ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోలేదని, అధికారపక్షంలో ఉన్నవాళ్లకే యూరియా అందుతుంది పెదిరెడ్ల బాబి తెలిపారు. అధికారులను అడుగుతుంటే సరిపడా ఉందనే బదులిస్తున్నారని, సొసైటీలు, షాపులకు వెళ్తే మాత్రం యూరియా లేదంటున్నారని, ఏం చేయాలో అర్థం కావడం లేదదని చేబ్రోలుకు చెందిన రైతలు దాసరి లక్ష్మీ పతి ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, ఎరువులను అందించాలని కోరున్నాడు.

తుని పురపాలక సంఘం

ఆర్ఒసి నెం. 388/2017/ఇ1 తేది.04-09-2025

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు సాధారణ నిధులతో 8 పనులు చేపట్టి పూర్తిచేయుటకు "ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 06-09-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 08854-253506, e-mail : tunimunicipality@gmail.com

సం/- **ఎ.వెంకటరావు**
కమిషనరు, తుని పురపాలక సంఘం

ఆస్థి దస్తావేజులు పోయినవి

ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ **పులవర్తి ప్రమీల, భర్త : విశ్వనాథం,** డి.నెం.2-25-56, బాలాజీనగర్, నిడదవోలు, తూ.గో.జిల్లా, ఆం.ప్ర. అను వారికి చెందిన **శ్రీమతి చీడే ఉమా మహేశ్వరి, భర్త : ఆళ్ళ వెంకట విజయ గోపిచంద్ గారి** పేరున గల, నా క్లయింట్ క్రయం పొంది, నా క్లయింట్‌కు సెటిల్‌మెంట్ చేసిన, నిడదవోలు యస్ఆర్ఓ నందలి **తేది.18-01-2023 నాటి డాక్యుమెంట్ నెం.411/2023 రు** గల దస్తావేజులు నా క్లయింట్ ఇంటి నుండి **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గణేష్ చౌక్ బ్రాంచ్‌**కు లోను నిమిత్తం తనఖా చేయుటకు వెళ్ళుచుండగా మార్గము మధ్యలో పోయినవి. సదరు దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల దయచేసి నా క్లయింట్ సెల్ ఫోన్ నెంబర్లు **7207773307, 9248866098** లకు తెలియజేయగలరు.

ఇట్లు

సం/- **విప్పర్తి ప్రభాకర్, B.A., B.L.**
నిడదవోలు, సెల్ : 79892 51335

BEFORE THE HON'BLE COURT OF VII ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT VISAKHAPATNAM
O.S.402/2024

Between:
Gubbala Naga Malleswara Rao ...Plaintiff

And:
Sri Majji Venkata Rao ...Defendant

SUMMONS

To, **The Defendant:**
Sri Majji Venkata Rao,
S/o. Majji Gowri Sankar Rao,
aged about 45 years, Working as Secondary Grade Teach in M.P.P. School, R/at Sushila Nivas, Beside Sri Sai Balaji School, P.N.T. Colony, Rajamahendravaram, East Godavari District (A.P)-533105.

Please take notice that the above suit was filed by the Plaintiff against you for recovery of money with costs and for such other relief/reliefs and the same was stands posted to serve notice to you for your appearance on **25-09-2025.** As such you are get ready to appear either in person or through an Advocate on **25-09-2025** at **10.30 A.M.,** in the above Hon'ble Court, failing which you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
G. ESWARA PRASAD,
Advocate
Visakhapapatnam-08,
Cell: 9849793466.

రూ.65 వేల రికవరీ

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎంపిడిఒ కార్యాలయం వద్ద గురువారం డ్వామా పీడీ ఎస్.మధుసూదన్ అధ్యక్షతన నిర్వహించిన ఉపాధి హామీ చట్టం సామాజిక తనిఖీ ప్రజా వేదికలో పలు పనుల నుంచి రూ.65 వేలు రికవరీ చేశారు. 17 గ్రామ పంచాయతీల పరిధిలో రూ.25,55,45,913లతో 1750 ఉపాధి పనులకు గ్రామాల్లో సామాజిక తనిఖీ చేపట్టారు. అనంతరం జరిగిన ప్రజా వేదికలోపనులలో జరిగిన అవకతవకలపై రూ.5 వేలు జరిమానా విధించి రూ.50 వేలు మినహాయింపు ఇచ్చారు. కార్యక్రమంలో డ్వామా ఎపిడి డి.రాంబాబు, విజిలెన్స్ అధికారి కె. సత్య నారాయణ, అడపా శ్రీనివాసరావు, ఎంపిడిఒ, భూపతిరాజు తులసికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

చిన్నా కుటుంబానికి ఎంఎల్‌సి పరామర్శ

ప్రజాశక్తి-అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సి అభివృద్ధి కమిటీ మాజీ ఛైర్మన్ మేడిది రంగా జానకి ప్రసాద్ (చిన్నా) కుటుంబ సభ్యులను ఎంఎల్‌సి పండుల రవీంద్రబాబు గురువారం పరామర్శించారు. మృతుడు చిన్నా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎంఎల్‌సి పండుల రవీంద్రబాబు వెంట సుంకర బాలాజీ, నల్లా నాగమౌళి, నాయకులు ఉన్నారు.

ఘనంగా మాజీ ఎంఎల్‌ఎ రాపాక పుట్టినరోజు

ప్రజాశక్తి - సఖినేటిపల్లి

రాజోలు మాజీ ఎంఎల్‌ఎ రాపాక వరప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా గురువారం సఖినేటిపల్లి మండల వైసిపి ఎంపిటిసి సభ్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కత్తిమండ గ్రామంలో ఆయన ఇంటివద్ద జరిగిన వేడుకల్లో ఎంపిపి వీరా మల్లి బాబు, వైస్ ఎంపిపిలు కొల్లాబత్తుల నాని, గుబ్బల ఆంజనేయులతో పాటు వివిధ గ్రామాల ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సాయం

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎన్.కొత్తపల్లి జడ్‌పి ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి దోనిపాటి అశోక్ గురువారం పాఠశాల అభివృద్ధికి రూ.25 వేలు చెక్కును హెచ్‌ఎం.టి. రాజేశ్వరికి అందజేశారు. అశోక్‌ను ఉపాధ్యాయులు నాయకులు గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్లాడి వెంకటరమణ, ఎస్‌ఎంసి ఛైర్మన్ లంకే సూర్య వర్మ, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు లంకే శ్రీనివాస్, దోనిపాటి వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సురవరం సేవలు చిరస్మరణీయం

ప్రజాశక్తి - రాజోలు

సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి, మాజీ ఎంపి సురవరం సుధాకరరెడ్డి సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మలికిపురంలో సురవరం సుధాకరరెడ్డి సంతాపసభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనం గా నివాళులర్పించారు. ఇటీవల మరణించిన సుధాకరరెడ్డి, సిపిఎం నాయకులు సీతారామ్ ఏచూరి తదితరులకు రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు చెల్లు బోయిన. తాతారావు, గెడ్డం. ప్రభాకరరావు, కొండా సత్తిబాబు, దేవ సురేష్, పిచ్చిక గంగాధరరావు, దొండపాటి చిట్టిరాజు, పుల్లెల ఆనంద్, వై.వెంకట్, డి.భానోజీ, ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో యూరియా, ఎరువులు పక్క దారి పట్టించినా, ఎరువుల కొరత సృష్టించిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ నందు వ్యవసాయ శాఖ మార్క్‌ఫెడ్, సహకార శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి యూరియా ఎరువులు డిమాండు సరఫరా స్థితిగతులు, సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం నానో ఎరువుల ద్వారా ఉపయోగాలు రబీ ప్లాన్ ఆఫ్ యాక్షన్ అంశాలపై సమీక్షించారు. ఎరువుల సరఫరాపై ఏవైనా ఫిర్యాదులు లేదా సమాచా రాన్ని అందించేందుకు కలెక్టరేట్లోని 088562 293104 ఫోన్ చేయవచ్చని రైతులకు సూచించారు. కార్యక్రమంలో జెసి టి.నిషాంతి, జిల్లా ఎస్‌పి బి.కృష్ణారావు తదిత రులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన

ప్రజాశక్తి - ముమ్మిడివరం

రైతులు సేంద్రియ వ్యవసాయ విధానాలు అవలంబించి, రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించడం ద్వారా భూసారాన్ని పెంపొందించుకునే విధంగా అవగాహన కల్పించాలని జెసి టి.నిషాంతి సూచించారు. నగర పంచాయతీ మండల పరిధిలోని స్థానిక కోరమండల్ ఇంటర్నేషనల్ ఎరువుల షాపును గురువారం జెసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, ఎడి గౌతమ్, మండల ఎఒ ప్రశాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లికి ఘన నివాళి

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని ప్రభుత్వం, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో ఒక రోజు ముందుగానే గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. **రావులపాలెం:**. పొడగట్లపల్లి జిల్లా పరిషత్ ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వీరవల్లి శేషుకుమార్ అధ్యక్షతన ఎస్‌ఎంసి జాలాది సహదేవుడు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధ్యాయులను సత్కరించారు. **ఐ.పోలవరం:** గుత్తెనదీవి గ్రామ పంచాయితీ పరిధిలో ఉన్న సాయిరామ్ విద్యానికేతన్ హైస్కూల్లో గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ మాగాపు సీతారత్నం, స్కూల్ కరస్పాండెంట్ సలాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** ఈదరాడ హైస్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వెలుగుతున్న కొవ్వొత్తిపై సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రాన్ని రూపొందించారు. **అమలాపురం రూరల్ :** పాలగుమ్మి జడ్‌పి ఉన్నత పాఠశాలలో పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ ఆర్ట్ ఎడ్యుకేషన్‌గా పనిచేస్తున్న పోలిశెట్టి నరసింహ చంద్రకుమార్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రాన్ని పెయింటింగ్ వేశారు. **ఆలమూరు:** సిద్ధార్థ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు పాఠశాల డైరెక్టర్ కె.ముల్లారావు అధ్యక్షతన నిర్వహించారు. **నిడదవోలు:** పట్టణంలో చర్చ్ పేట అంబేద్కర్ మున్సిపల్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా టీచర్స్ డే నిర్వహించారు. కార్యక్రమంలో జువ్వల రాంబాబు, బొచ్చా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పలువురికి 'తోట' పరామర్శ

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలంలోని పలువురు వైసిపి నాయకులను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తోట నరసింహం, వైసిపి యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోట రాంజీ గురువారం పరామర్శించారు. ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న దాసరి దొరాజీ, అనారోగ్యానికి గురైన రంపఎర్రంపాలేనికి చెందిన వైసిపి మండల అధ్యక్షులు పాటి రాంబాబు, బైపాస్ చేయించుకున్న సత్యం వెంకటేశ్వరరావు, గంటా వెంకట రత్నంలను వారు పరామర్శించారు. యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికి గురై గాయపడిన గుమ్మళ్ల దొడ్డికి చెందిన పెద్దిరాజును, ఆకస్మికంగా మృతి తిరుమలయపాలేనికి చెందిన రాయి వీర్రాజు, నాగిశెట్టి రామచంద్రరావు కుటుంబాలను పరామర్శించారు. వారి వెంట వైసిపి నాయకులు దాసరి చినబాబు, సుంకర రమణ, గుల్లా ఏడుకొండలు, సుంకర వీరబాబు, మడికి మైనరబాబు తదితరులున్నారు.

యూరియా నిల్వల పరిశీలన

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరంలో యూరియా గొడౌన్‌లను రాజమహేంద్రవరం ఆర్‌డిఒ ఆర్.కృష్ణనాయక్ గురువారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి యూరియా, ఎరువులు నిల్వలు, సరఫరాపై ఎఒ కళ్యాణ్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయాధికారుల సూచనల మేరకు దశల వారీగా ఎరువులను వినియోగించుకోవాలని రైతులకు సూచించారు. **కొవ్వూరు :** కొవ్వూరు ఆర్‌డిఒ రాణిసుస్మిత గురువారం పట్టణంలోని ప్యాక్ సొసైటీ, గొడౌన్లను పరిశీలించారు. ఎరువులకు సంబంధించి రికార్డుల నిర్వహణపై సిబ్బందికి సూచనలు చేశారు. రైతులు వ్యవసాయ శాఖాధికారులు, శాస్త్రవేత్తల సూచనల మేరకే ఎరువులను ఉపయోగించాలని సూచించారు. ఆమె వెంట తహశీల్దార్ ఎం.దుర్గాప్రసాద్, సొసైటీ సిబ్బంది, ఎరువుల దుకాణాల యజమానులు ఉన్నారు.

సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి -కొవ్వూరు

వైద్య ఖర్చులు నిమిత్తం మండలంలో 11 మందికి మంజూరైన రూ.8,53,793 విలువ చేసే సిఎం సహాయ నిధి చెక్కులను ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం అందజేశారు. ఎన్‌టిఆర్ వైద్య సేవ అందని వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తక్షణ సాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఈ సాయం అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విడిపి, కుమారదేవం, దొమ్మేరు, నందమూరు, పసివేదల, మద్దూరు, సీతంపేట, వాడపల్లి, వేములూరు గ్రామాలకు చెందిన 11 మందికి ఈ సొమ్మును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాకర్ల నారాయుడు, గోరిజాల సురేష్, బేతిన నారాయణ, మంకిన రాంబాబు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

రెండు గ్రూపుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి - జగ్గంపేట

గుర్రంపాలెంలో గురువారం రెండు గ్రూపుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రెండు గ్రూపుల వారు వినాయక విగ్రహాల ఊరేగింపులో ఘర్షణ పడి ఒకరిపై మరొకరు రాళ్ళు రువ్వుకున్నారు. ఈ ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని చెదరగొట్టారు.

నగలు, నగదు చోరీ

ప్రజాశక్తి - రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని ఎర్రపోతవరం నుంచి అద్దంపల్లి వెళ్లే రహదారిలో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు తెలిపారు. వివరాలు ఇవి. ద్రాక్షారామం గ్రామానికి చెందిన దినేష్ ద్రాక్షారామం-యానాం గ్రామాల్లో బంగారు వస్తువులపై తాకట్టు, బంగారు వస్తువుల విక్రయాల దుకాణాలు ఉన్నాయి. ఇతను వద్ద పని చేస్తున్న యండమూరి శ్రీనివాసు యానాంలోని షాపును నిర్వహిస్తాడు. శ్రీనివాస్ ద్రాక్షారామం నుంచి ప్రతిరోజు యానాం వెళ్లి వ్యాపారం చూసుకుని రాత్రి ఇంటికి తిరిగి వస్తూ ఉంటాడు. బుధవారం రాత్రి ఎర్రపోతవరం వస్తున్న సమయంలో గుర్తుతెలి యని వ్యక్తులు ఆటోలో వచ్చి శ్రీనివాసులను గాయపరిచి అతని వద్ద ఉన్న 12 గ్రాముల బం గారు ఆభరణాలు, రూ.5 వేలనగదు, స్కూటీ , పద్దుల పుస్తకాలు పట్టుకుని వెళ్లిపోయారు. దీనిపై శ్రీనివాసు పోలీసులకు ఫిర్యాదుచేశాడు. కేసు నమోదు చేసి ఎస్ఐ జానీబాషా దర్యాప్తు చేస్తున్నారు.

అశ్లీల నృత్యాలపై కేసు నమోదు

ప్రజాశక్తి-నల్లజర్ల

తెలికిచెర్ల గ్రామంలో గత నెల 31న రాత్రి 10 గంటలకు వినాయకుడి ఊరేగింపు సందర్భంగా అశ్లీల నృత్యాలు ప్రదర్శించిన ఘటనలో ఐదుగురుపై కేసు నమోదు చేశామని సిఐ బాలచౌదరి తెలిపారు. కమిటీ ఆర్గనైజర్లు రుద్ర శ్రీనివాస్, పాలూరి సుబ్బారావు, కోట వెంకటశ్రీనివాస్, చౌటుపల్లి చిన్ననరసయ్య, అడ్డాల సత్తిపండులపై కేసు నమోదు చేశామన్నారు. ఎస్ఐ దుర్గాప్రసాద్ దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-రాజానగరం

రాజానగరం జాతీయ రహదారి బిపిసిఎల్ పెట్రోల్ బంక్ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న సుమారు 12 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పౌర సరఫరాల శాఖ అధికారులు గురువారం పట్టుకున్నారు. విజయవాడ నుంచి కాకినాడకు టాటా మినీ లారీలో రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం రావడంతో తనిఖీలు చేపట్టగా మినీ లారీలో 12,190 కేజీల రేషన్ బియ్యం పట్టుబడ్డాయి. పిఠాపురం గ్రామానికి చెందిన గాలి వెంకటేష్‌ను అదుపులోకి తీసుకున్నామని పౌర సరఫరాల శాఖ అధికారి గొలుగూరి బాపిరాజు తెలిపారు. బియ్యం విలువ. రూ.5,60,740 ఉంటుందని తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

నాటు తుపాకీతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోకవరం

నాటు తుపాకీని కలిగి ఉన్న వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. మండలంలోని కామరాజుపేట గ్రామ పంచాయతీ పరిధిలో జగన్నాథపురం గ్రామ శివారు కోళ్ల ఫారంలో ఉంటున్న ఒక వ్యక్తి వద్ద నాటు తుపాకీ ఉన్నట్లు ఫారెస్ట్ సెక్షన్ అధికారి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు ఎస్ఐ పవన్‌కుమార్ ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. తుపాకీని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. నిందితుని రాజమండ్రి కోర్టులో హాజరు పరిచామన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

ప్రజాశక్తి - పెరవలి

కానూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం వన్ డిస్ట్రిక్ట్ - వన్ యాక్టివిటీ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు దేవరపు కేదారేశ్వర వెంకట రాయుడు అధ్యక్షతన గురు పూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

మోర్త గ్రామంలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మోర్త గ్రామంలో ఎఒ బి.రాజారావు ఆధ్వర్యంలో గురువారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్, డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు.

పుస్తకాల పంపిణీ

ప్రజాశక్తి - గోపాలపురం

నవోదయ ప్రవేశ పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను ఎన్ఎస్ జోడిల వెంకటేశ్వరరావు అందించారు. ఉపాధ్యాయులు సిహెచ్ రాజు, మానవత సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

PUBLIC NOTICE OF NAME OF MINOR

I Akella Ramagovinda Sastry S/o Suryanarayan Sarma resident of Thondavaram village of Dr.B.R.Ambedkar Konasema District employed as Self Employed. My actual and correct my child's name **(AKELLA ANANDA VIHARI)** Due to an inadvertent error, my minor son's name has been wrongly mentioned as **(AKELLA ARUNACHALESWARA AANANDA VIHAARI)** My Minor son's correct name is **AKELLA ANANDA VIHARI** for all official, legal, and future purposes, including but not limited to educational, professional, and personal communications.

(AKELLA RAMAGOVINDA SASTRY)

PUBLIC NOTICE

I, Lolabhattu **S V V Satyanarayana Raju**, son of Lolabhattu Atchiraju, aged about 28 years, residing at D.No.3-277, Dunaboinavari Palem, Ainavilli Village and Mandal, East Godavari District, Andhra Pradesh My actual and correct name is Lolabhattu **S V V Satyanarayana Raju**, son of Lolabhattu Atchiraju. Due to an inadvertent error, my name has been wrongly mentioned as Lollabhattu **S V V Satyanarayan Raju** in my educational certificates and certain other documents. My correct name is Lolabhattu **S V V Satyanarayana Raju** for all official, legal, and future purposes, including but not limited to educational, professional, and personal communications.

(Lolabhattu SV V Satyanarayana Raju)

CHANGE OF NAME

I, POSINS JIJI VARA PRASAD (Old Name) S/o. POSINA SATYANARAYANA, D.No. 2-43, Jagannadhapuram Village, Gopalapuram Mandal, East Godavari District, Andhra Pradesh-534312. I have changed my name as **POSINA JEJI VARA PRASAD** (New Name) **S/o. SATYANARAYANA** Hereafter my name is known as **POSINA JEJI VARA PRASAD** (New Name) S/o. **SATYANARAYANA**

PUBLICATION
IN THE COURT OF THE HON'BLE CIVIL JUDGE SENIOR DIVISION AMALAPURAM

IA No 690 of 2022 In OS No 48 of 2019

Between:-

Bandiguptapu Pandurangarao ...**Petitioner/plaintiff**

Vs

D Rajani, W/o.Prasad D/o. late Darla Sri Krishna Murthy Kalvagattu, Ch Gunnepalli, Katrenikona Mandal **5th respondent**

The above named petitioner/plaintiff has instituted the above suit as well as **IA No 690 of 2022** to add her as LR of deceased D Srikrishna Murthy and the same stands posted to **25-09-2025 at 10.30** AM for your appearance, you are hereby required to appear personally or through advocate attend before this Hon'ble court at **10.30 AM** and file your objections if any, failing which the matter will be heard and determined in your absence exparte as per Law.

(By the Orders of the Hon'ble court)

M.Adinarayana Rao
Advocate,Amalapuram
Cell.9848059496

Amalapuram
Dt.01-09-2025

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

సమస్యలపై 'చలో విజయవాడ'

ప్రజాశక్తి - పిఠాపురం

విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న నిర్వహిస్తున్న ఛలో విజయవాడను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఆర్‌ఆర్‌బిహెచ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఛలో విజయవాడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావస్తున్నా విద్యారంగ సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు పూజ్యమని అన్నారు. గత రెండేళ్లుగా ఫీజురీయింబర్స్‌మెంట్ ఒక్క దఫాను పూర్తిస్థాయిలో విడుదల చేయలేదని విమర్శించారు. యువగళంలో ఇచ్చిన హామీలపై నేటి విద్యాశాఖామంత్రి లోకేష్ నోరు మెదపకపోవడం దారుణమన్నారు. సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను పెంచాలని, హాస్టళ్ళ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 6వ తేదీన నిర్వహిస్తున్న ఛలో విజయవాడ కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని పిఉలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ గర్ల్స్ జిల్లా కన్వీనర్ జి.చిన్ని, నాయకులు సుకుమార్, కరుణాకర్, లక్ష్మణ్, దుర్గాజీ పాల్గొన్నారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా చర్యలు

ప్రజాశక్తి - కాకినాడ

నగర అభివృద్ధే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అన్నారు. గురువారం దుమ్ముల పేట నుంచి కుంభాభిషేకం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను నగర పాలక సంస్థ, కెఎస్‌పిఎల్ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో నగరంలో రోడ్లు నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. దుమ్ములపేట నుంచి కుంభాభిషేకం బీచ్‌కు వెళ్లే రహదారి పెద్ద పెద్ద గొంతులు ఏర్పడినా పట్టించుకోలేదన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నూతన రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ పర్యటనలో కెఎస్‌పిఎల్ ప్రతినిధులు జాకబ్, కోస్ట్ గార్డ్ అధికారులు, స్థానిక నాయకులు తుమ్మల రమేష్, అల్లం రాజు, మూగు రాజు, ఎరుపిల్లి రాము, చొడుపిల్లి సతీష్, ఎలిపే శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

భరతనాట్యంపై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - సామర్లకోట

వర్తక సంఘం ఆధ్వర్యంలో స్థానిక నూకాలమ్మ ఆలయం వద్ద నిర్వహిస్తున్న ఉచిత భరతనాట్యంపై శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని నాట్య గురువు జ్యోతినగేష్ అన్నారు. గురువారం స్థానిక నూకాలమ్మ ఆలయంలో 8 నుంచి 16 సంవత్సరాల బాలికలకు నిర్వహించే భరత నాట్యం, కూచిపూడి శిక్షణను ఆలయ పారాయణ కమిటీ ప్రతినిధి సత్తి అరుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి సహకరిస్తున్న దాతలు ఆర్‌ఆర్ ఎలక్ట్రానిక్స్ అధినేత చిన్న, కిరణా షాపు యజమాని నల్లబాబు, ఆటో మొబైల్ షాపు సత్తిబాబు, గ్రాండ్ పార్కు లాడ్జి యజమాని శుభలక్ష్మి, క్లాత్ షాపు యజమాని శ్రీనివాసు, ఎలక్ట్రికల్ వెంకట్రావు, ఆటోమొబైల్ పేరపు వీరబాబు, పోలవరపు మణి, శేఖర్‌లను అభినందించారు.

వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో వాట్సాప్ గవర్నెన్స్‌పై మెప్మా ఆధ్వర్యంలో 3 వేల కుటుంబాలకు అవగాహన కల్పించినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మెప్మా కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో 17,482 హౌస్ హోల్డ్స్ ,1056 డ్వాక్రా సంఘాలు ఉన్నాయన్నారు. ఆయా సంఘాలలో 10,572 కుటుంబాలు ఉన్నాయన్నారు. గత 7 రోజులుగా ఆయా గ్రూపుల ద్వారా వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పిస్తున్నారన్నారు. 10 రోజులలో మిగిలిన అన్ని కుటుంబాలకు అవగాహన కల్పిస్తారని అన్నారు. ప్రతి నెల 5 లేదా 6 తేదీలలో వాట్సాప్ గవర్నెన్స్‌పై సచివాలయ స్థాయిలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తారన్నారు.

విద్యార్థుల కోసం ఆర్‌టిసి సర్వీసులు పెంచాలి

ప్రజాశక్తి - కాకినాడ

విద్యార్థుల సౌలభ్యం కోసం ఉదయం, సాయంత్రం వేళల్లో అదనంగా ఆర్‌టిసి బస్సు సర్వీసులను వేయాలని ఎస్‌ఎఫ్‌ఐ బృందం కోరింది. గురువారం జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయంలో పీడీ కెవి.రావుకి ఎస్‌ఎఫ్‌ఐ బృందం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగాసూరిబాబు, నగర ఉపాధ్యక్షులు సత్యం మాట్లాడుతూ తుని, కాకినాడ, ఏలేశ్వరం డిపో పరిధిలోని 19 మండలా

వినతిపత్రం అందజేస్తున్న ఎస్‌ఎఫ్‌ఐ బృందం

లకు చెందిన విద్యార్థులు ఆర్‌టిసి బస్సుల్లోనే వివిధ ప్రాంతాలకు వెళ్లి విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. అయితే సరియైన రీతిలో ఆర్‌టిసి సర్వీసులు లేకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. కావున ఉదయం, సాయంత్రం వేళల్లో ఆర్‌టిసి ద్వారా అదనపు సర్వీసులు వేయాలని, విద్యా సంస్థల వద్ద బస్సును ఆపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వికె.రాయపురం, మాధవపట్నం, కరప, వేళంగి, పటవల, తుని డిగ్రీ కళాశాల, అన్నవరం డిగ్రీ కళాశాల వద్ద బస్సులు ఆపడం లేదన్నారు. ఆయా బస్ పాయింట్ల వద్ద బస్సుల ఆపాలని, తుని నుంచి శంఖవరం మీదుగా వేళంగి బస్సు సర్వీసును పున్ణప్రారంభించాలని డిమాండ్ చేశారు.

ప్రాచీన వస్తువుల పేరుతో మోసం

-ఐదుగురు నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ

ప్రాచీన, విలువైన, అరుదైన పురాతన వస్తువులు, నాణేలు ఉన్నాయని ప్రజలను నమ్మిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాకు సంబంధించిన వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి జి.బిందుమాధవ్ వెల్లడించారు. కాకినాడ సూర్యనారాయణపురానికి చెందిన షేక్ సర్దార్, విశాఖకు చెందిన దువ్వ రాజశేఖర్, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురంనకు చెందిన జమ్ము లక్ష్మీదుర్గ, తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మండలం రామవరం గ్రామానికి కండవల్లి శ్రీను, కాకినాడ రామారావు పేటకు చెందిన పడాల వెంకటరమణ ఒక ముఠాగా ఏర్పడి వివిధ మోసాలకు పాల్పడుతున్నారని తెలిపారు.

మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌పి

వీరిపై నిఘా ఉంచి గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరి నుంచి ఆరు నకిలీ ప్రాచీన నాణెలు, ఒక నకిలి ప్రాచీన ప్లేటు, నాలుగు నకిలీ ధృవపత్రాలు, రెండు నకిలీ రబ్బర్ స్టాంపలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ప్రాచీన, విలువైన, అరుదైన వస్తువులు తమ వద్ద ఉన్నాయని, వాటిని బహిరంగ మార్కెట్లలో అమ్మితే కోట్లలో డబ్బులు వస్తాయని ప్రజలు నమ్మించి మోసం చేస్తూ డబ్బులు కాజేస్తారన్నారు. ప్రాచీన నాణేలు, ప్రాచీన ప్లేట్లను నకిలీ వస్తువులు తయారుచేసి తర్వాత వాటిని టెస్టింగ్ చేయాలని తర్వాత వాటినికొనే పార్టీలను రప్పిస్తామని నమ్మిస్తారన్నారు. ఒక పార్టీ వస్తుందని అతనికి లక్షల్లో డబ్బులు ఇవ్వాలని ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారన్నారు. ఇటువంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చాలామంది ఈ విధంగా మోసపోతున్నారని అయితే తెలియజేయడానికి ముందుకు రాకపోవటం లేదని ఆయన చెప్పారు. ఈ రెండు రోజుల్లో జరిగే వినాయక చవితి నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఇందులో ఎటువంటి వివాదాలు, ఘర్షణలు లేకుండా నిర్వాహణ కమిటీలు బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎస్‌ఫి మనీష్ దేవరాజ్ పాటిల్, ఎస్‌బి డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ వి.కృష్ణ, టూ టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎం.అప్పలనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్‌ని పరామర్శిస్తున్న గిరిబాబు

సర్పంచ్‌కు గిరిబాబు పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

మండలంలోని గిరిజన తండా బౌరువాక సర్పంచ్ దొడ్డి సత్యనారాయణను నియోజకవర్గ వైసిపి కో-ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పరామర్శించారు. ఇటీవల సర్పంచ్ సతీమణి అనారోగ్యంతో మతి చెందారు. ఈ నేపథ్యంలోనే ఆయన సర్పంచ్‌ని కలిసి పరామర్శించారు. ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగావుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గౌరంపేట సర్పంచ్ రామిశెట్టి ఏసుబాబు, వైసిపి నాయకులు రామిశెట్టి నాని, నందా చిన్నబ్బాయి, కోదండ, రామిశెట్టి దొరబాబు పాల్గొన్నారు.

పలుచోట్ల పొలంబడి

ప్రజాశక్తి - రౌతులపూడి, తాళ్లరేవు

రౌతులపూడి మండలంలోని రాజవరం గ్రామంలో మండల ఉప వ్యవసాయ అధికారి మౌళి, గ్రామ వ్యవసాయ శాఖ అధికారి ఉమాదేవి ఆధ్వర్యంలో గురువారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. మెట్ట భూములలో రాగులు, మినుములు, కందులు వంటి పంటలు సాగు చేయాలని సూచించారు. కౌలు రైతులందరూ సిసిఆర్‌సి కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తాళ్లరేవు మండలంలోని పి.మల్లవరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ప్రశాంతి పాల్గొని కలుపు నివారణ పద్ధతులు, పొలం గట్లు శుభ్రత, సామూహిక ఎలుకల నివారణ వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

జిఎస్‌టి రద్దుపై సంబరాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎల్‌ఐసి ప్రీమియంలపై జిఎస్‌టి రద్దుపై ఎల్‌ఐసి ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో గురువారం సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భగా యూనియన్ కార్యదర్శి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ జిఎస్‌టికి వ్యతిరేకంగా యూనియన్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న పార్లమెంటు సభ్యులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. ఎల్‌ఐసి ఉద్యోగులు పోరా టాల ద్వారా కేంద్రంపై ఒత్తిడి పెంచడంతోనే ఈ విజయం సాధించా రన్నారు. ఎల్‌ఐసి ఉద్యోగులు, ఫీల్డ్ ఆఫీసర్స్, ఏజెంట్స్ అసోసియేషన్స్ కలిసికట్టుగా ఈ పోరాటాల్లో పాల్గొన్నారన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ ఎ.ప్రసన్నకుమార్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ సిహెచ్. నరేంద్రబాబు, పి.శ్రీనివాస్, ఏజెంట్స్ అసోసియేషన్ నాయకులు జి.అబ్బులు, బి.వీరభద్రరావు, ఎ.నాగేశ్వరరావు, జి.జగదీష్, ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు వై.వేణుగోపాలరావు పాల్గొన్నారు.

స్పీకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - శంఖవరం

శాసనసభాపతి అయ్యన్న పాత్రుడుకి అన్నవరం దేవస్థానం ఉద్యోగుల తరపున ఇఒ వీర్ల సుబ్బారావు, ఛైర్మన్ ఐవి.రోహిత్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం రత్నగిరి నుంచి వేద పండితులతో వెళ్లి అయ్యన్న పాత్రుడు దంపతులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

స్పీకర్‌ను సత్కరిస్తున్న ఇఒ, ఛైర్మన్

స్వామివారి చిత్రపటం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ క్యాంటీన్ ప్రారంభం

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ క్యాంటీన్‌ను కలెక్టర్ షాన్‌మోహన్ సగిలి, ఎస్‌పి బి.బిందుమాధవ్ గురువారం ప్రారంభించారు. పోలీస్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల గృహోపయోగ వస్తువులు అందుబాటు ధరలలో లభించేలా కొత్త సబ్సిడరీ క్యాంటీన్‌ను ఏర్పాటు చేసినట్లు ఎస్‌పి తెలి పారు. పోలీసు సిబ్బంది అవసరాలను దృష్టిలో ఉంచుకుని క్యాంటీన్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిపిఒ ఎఎస్‌ఫి పాటిల్ దేవరాజ్ మనీష్, ఎఆర్ అడిషనల్ ఎస్‌పి ఎస్. శ్రీనివాసరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, ఎఆర్ డిఎస్‌పి వి. శ్రీహరిరావు, సిఐలు, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ముదునూరికి జగన్ పరామర్శ

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

వైసిపి నాయకుడు ముదునూరి మురళీకృష్ణంరాజును మాజీ సిఎం వైఎస్.జగన్ గురువారం ఫోన్లో పరామర్శించారు. మురళీ కృష్ణంరాజు తండ్రి ముదునూరి రామరాజుపై మహిళా పోలీసుతో కేసు పెట్టిన విధానాన్ని జగన్‌కు వివరించారు. తన తండ్రిపై పెట్టిన అక్రమ కేసుపై స్పందించిన జగన్‌కు ముదునూరి కృతజ్ఞతలు తెలిపారు.

అన్నదాన ట్రస్ట్‌కు విరాళం

ప్రజాశక్తి - సామర్లకోట

భీమేశ్వర స్వామి ఆలయ నిత్య అన్నదానం నిర్వహణకు చత్తీష్‌ఘడ్ రాష్ట్రం బిలాయికి చెందిన సోనాల్ అహుజా రూ.49, 998 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నంది మండపంలో ఆలయ అధికారులు వారికి తీర్ధప్రసాద ములు, చిత్రపటం అందజేశారు.

దుస్తుల అందజేత

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గొల్లప్రోలు స్టేట్ బ్యాంక్ యజమాన్యం గురువారం జడ్‌పి బాలుర హైస్కూల్ ఉపాధ్యాయులకు పెన్నులు, పండ్లు, బహుకరించారు. అలాగే డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పంపిన దుస్తులను మండలంలోని 471 మంది ప్రభుత్వ, ప్రయివేటు జూనియర్ కళాశాల ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం కార్యాలయ అధికారి శివకుమార్, ఎంఇఒ వెంకటశివప్రసాద్, హెచ్‌ఎంలు సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

5, 6 తేదీల్లో వాలంటీర్లకు శిక్షణ

ప్రజాశక్తి - గొల్లప్రోలు

ఎన్‌ఆర్‌ఇజిఎస్, డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర వాలంటీర్లకు శుక్ర, శనివారాల్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.స్వప్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చేబ్రోలులోని మండల సమైఖ్య కార్యాలయం, ఆర్‌ఎస్‌కెలో రెండు బృందాలుగా శిక్షణ ఉంటుందన్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఈ శిక్షణ ఉంటుందన్నారు.

నిమజ్జనాల్లో నిబంధనలు తప్పనిసరి

ప్రజాశక్తి - జగ్గంపేట, కాజులూరు

జగ్గంపేటలోని గణేష్ నిమజ్జనం చేసే ప్రాంతాలను డిఎస్‌పి శ్రీహరిరాజు గురువారం పరిశీలించారు. పుష్కర కాలువలో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు వీలుగా పోలీసులు ఏర్పాట్లు చేశారు. ఆయా ప్రాంతాల్లో పర్యటించిన డిఎస్‌పి వినాయకుని విగ్రహాల నిమజ్జనానికి ప్రభుత్వం కొన్ని నిబంధనలను రూపొందించిందని, ఆ నిబంధనలను తప్పనిసరిగా మండప నిర్వాహణ కమిటీలు పాటించాలని అన్నారు. ఈ పర్యటనలో సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్‌ఐ రఘునాథరావు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే కాజులూరు మండలంలో వినాయక విగ్రహాల నిమజ్జనం చేసే ప్రాంతాలను గొల్లపాలెం ఎస్‌ఐ మోహన్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జనం జరిగే ప్రదేశాల వద్ద హెచ్చరిక బోర్డులు, తగినంత లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఉంటుందన్నారు. వినాయక కమిటీ సభ్యులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలని సూచించారు.

అవార్డులకు పలువురి ఉపాధ్యాయుల ఎంపిక

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని పలు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ఎంపికయ్యారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

సామర్లకోట మండలంలోని జి.మేడపాడులోని మోడల్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎం కంటిపూడి గోపాలకృష్ణ ఈ ఏడాది జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికయ్యారు. **పెద్దాపురం** మండలంలోని పులిమేరు ఎంపిపి-1 పాఠశాల ఉపాధ్యాయురాలు గోనుపాటి అన్నపూర్ణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. అలాగే ఆర్‌బి.పట్నం జడ్‌పి హైస్కూల్ ఉపాధ్యాయుడు కసిరెడ్డి తిరుమల వెంకటనాగసత్యనారాయణ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. **జగ్గంపేట** జగ్గంపేట అంబేద్కర్ నగర్ ఎంపిపి ప్రాథమిక పాఠశాల టీచర్ వాకచర్ల వరలక్ష్మికుమారి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. **గండేపల్లి** మండలం మురారి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వాసంశెట్టి త్రివేణి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. **కాజులూరు** మండలంలోని కుయ్యేరు జడ్‌పి పాఠశాల ఉపాధ్యాయుడు పేరి ఉమాకాంత్, తణుకువాడ జడ్‌పి పాఠశా ఉపాధ్యాయుడు మాచిరాజు ప్రభాకర్, అంద్రంగి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. **రౌతులపూడి** మండలంలోని ఎ.మల్లవరం మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం యర్రా శ్రీనివాస్, బలరామపురం ప్రైమరీ స్కూల్ హెచ్ఎం గోడి ప్రసన్న జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ అవార్డు గ్రహీతలకు పలువురు అభినందనలు తెలిపారు. **ఐ.పోలవరం** మండలానికి చెందిన గుత్తుల వెంకటేశ్వర్లు జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు.

కంటిపూడి గోపాలకృష్ణ

గోనుపాటి అన్నపూర్ణ

వి.వరలక్ష్మికుమారి

మాచిరాజు ప్రభాకర్

పేరి ఉమాకాంత్

వెంకటలక్ష్మి

గోడి ప్రసన్న

యర్రా శ్రీనివాస్

సదస్సులో మాట్లాడుతున్న ఎంపిడిఒ శ్రీలలిత

పిఎఐ డేటా నమోదు వేగవంతం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలో చేపట్టిన పంచాయతీ అడ్వాన్స్‌మెంట్ ఇండెక్స్ (పిఎఐ) నమోదును వేగవంతంగా పూర్తి చేయాలని ఎంపిడిఒ డి.శ్రీలలిత అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లు, వివిధ శాఖల సిబ్బందికి పిఎఐ డేటా నమోదుపై అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ డేటా నమోదుకు సంబంధించి పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సదస్సులో ట్రైనర్ సుధాకర్ పిఎఐపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో డిప్యూటీ ఎంపిడిఒ జివి.శేఖర్‌రెడ్డి, కార్యాలయ పరిపాలనాధికారి ఎం.సత్యనారాయణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న ఆర్ఎఒ అంకిత్‌కుమార్

బాధ్యతలు స్వీకరించిన ఆర్ఎఒ

ప్రజాశక్తి - యానాం

యానాం నియెజకవర్గ ప్రాంతీయ పరిపాలనాధికారిగా అంకిత్ కుమార్ గురువారం ఆర్ఎఒ ఛాంబర్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించారు. బుధవారం రాత్రి యానాంకు చేరుకున్న అంకిత్‌కుమార్‌కు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వర్తక సంఘ ప్రతినిధులు నల్లా వెంకన్న, మాజేటి సత్యభాస్కర్, గోపాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు, పలు సంఘాల నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇప్పటివరకు ప్రాంతీయ పరిపాలనాధి కారిగా విధులు నిర్వహించన ఆర్.మునిస్వామి పుదుచ్చేరి సమాచార శాఖ డైరెక్టర్‌గా బదిలీ అయ్యారు. ఈ మేరకు నూతన పరిపాలనాధికారి అంకిత్‌కుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు మునిస్వామికి ఘనంగా వీడ్కోలు పలికారు.

మున్సిపల్ సిబ్బంది ఆందోళన విరమణ

ప్రజాశక్తి - యానాం

బకాయి వేతనాల కోసం ఆందోళన చేస్తున్న మున్సిపల్ సిబ్బంది పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి ఇచ్చిన హామీతో గురువారం తమ ఆందోళనను విరమించారు. గత 10 రోజులుగా మున్సిపల్ కార్మికులు పుదుచ్చేరి వ్యాప్తంగా విధులకు సెలవు పెట్టి ఆందోళన నిర్వహిస్తున్నారు. సోమవారం లోపు సమస్యను పరిష్కరిస్తానని ముఖ్యమంత్రి గురువారం హామీ ఇవ్వడంతో ఆందోళన విరమిస్తున్నట్లు కార్మికులు తెలిపారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

ప్రజాశక్తి - యానాం

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఆర్ట్స్ కళాశాలలో పని చేస్తున్న అధ్యాపకులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని కోరుతూ ఆర్ఎఒ అంకిత్‌కుమార్‌కు అధ్యాపకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీలత, యోగేంద్ర సింగ్, ఉమాదేవి, సుధాకర్, సుబ్బలక్ష్మి, చంద్రశేఖరరావు, ప్రకాష్ రావు, డాక్టర్ ముత్యాలరావు, నరేష్, సూర్య, శ్రీదేవి, ప్రసాద్, ధనుంజయ సింగ్ పాల్గొన్నారు.

పంచాయతీల పురోగతిపై శిక్షణ

ప్రజాశక్తి - కరప

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం పంచాయతీల పురోగతి సూచికపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలకు ఎంపిడిఒ ఎ.అనుపమ ఆధ్వర్యంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాసరావు 17 స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇచ్చారు.

గొల్లపాలెం జడ్‌పి పాఠశాలకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - కాజులూరు

స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డును గొల్లపాలెం జడ్‌పి పాఠశాల దక్కించుకుంది. ఈ సందర్భంగా గురువారం పాఠశాలలో ఉత్తమంగా రాణించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సునీల్‌కుమార్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించే క్రీడల్లో రాష్ట్ర విద్యా శాఖ అందించే స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు ఈ ఏడాది తమ పాఠశాలకు రావడం గర్వంగా ఉందన్నారు. గత ఏడాది వాలీబాల్, సాఫ్ట్ బాల్, బేస్ బాల్, ఖో ఖో, అథ్లెటిక్స్, త్రో బాల్, రైఫిల్ షూటింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్‌లో 40 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో పాల్గొన్నారని, సాఫ్ట్ బాల్‌లో ముగ్గురు జాతీయ స్థాయిలో రాణించగా సాఫ్ట్ బాల్, బీచ్ వాలీబాల్‌లో ఏడుగురు రాష్ట్ర స్థాయి లో మెరిట్ రజత పతకాలు సాధించారని తెలిపారు. శుక్రవారం కాకినాడ జెఎన్‌టియులో జరిగే ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో కలెక్టర్, ఎస్‌పి, ఎంపి, ఎంఎల్ఎల చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెలెన్స్ అవార్డు వచ్చేందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు జి.సునీల్ కుమార్, వి.ఇమ్మానుయేల్ రాజును తోటి ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్మన్ ముద్రే శివశంకర్ అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయులే భవిష్యత్‌కు మార్గదర్శకులు

ప్రజాశక్తి - కాజులూరు, కరప

ఉపాధ్యాయులే భవిష్యత్తు మార్గదర్శకులు అని ఎంఇఒలు డేవిడ్, జాన్ అన్నారు. గురువారం కాజులూరు కోటి పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి ప్రపంచంలో విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా ఉన్నత శిఖరాలకు చేరేలా చేసేది ఉపాధ్యాయులు మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటి పాఠశాల కరస్పాం డెంట్ కాదా కోటేశ్వరరావు, వింగ్స్ పాఠశాల కరస్పాండెంట్ డేగల రాంబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కరప మండలం గురజనాపల్లి హైస్కూల్లో హెచ్ఎం ఎ.సాయిమోహన్ గురుపూ జోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్టాఫ్ సెక్రటరీ ఐ.ప్రసాదరావు మాట్లా డుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి మంచి స్థాయికి చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యా యురాలిగా ఎంపికైన పివిజి.భవానిని సత్కరించారు. లయన్స్ క్లబ్ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులను సన్మానిం చారు. ఈ కార్యక్రమంలో ఎన్‌యు.రావు, రమణ మూర్తి, శోభాకర్, టి.వేణుగోపాల్, ప్రభారాణి, మాణిక్యాంబ పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - గండేపల్లి

స్థానిక పాత పంచాయతీ కార్యాలయం ఎదురుగా తహశీల్దార్ శ్రీనివాస్ అధ్యక్షతన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన్ రావు పాల్గొని మాట్లాడారు. అవకతవకలకు తావు లేకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులను అమలులోకి తెచ్చిందన్నారు. స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ తీసుకునే విధానాన్ని క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ చంద్రరావు, పంచాయతీ కార్యదర్శి ఫణీంద్రకుమార్, నాయకులు బోల్లంరెడ్డి రామకృష్ణ, ఎల్లమాటి కాశి, విప్పర్ల బాబి, వెంపాటి రాజు, మాగంటి బాబి, డీలర్లు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్న మోహన్‌రావు

ఊరికి దూరంగా పందుల పెంపకం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని నివాస ప్రాంతాలకు దూరంగా పందుల పెంపకాన్ని చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి ఆదేశించారు. పందులపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. పట్టణంలో పందుల నిరోధానికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పందుల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పందుల వల్ల వ్యాధులు ప్రబలే అవకాశం లేకపోలేదన్నారు. పందుల పెంపకం దారులకు హెచ్చరికలు జారీ చేశామన్నారు. హెచ్చరికలను అతిక్రమిస్తే పందుల పెంపకందారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాటర్ ట్యాంక్‌కు మరమ్మతులు

ప్రజాశక్తి - కాజులూరు

మండలంలోని ఆర్యవటం గ్రామంలో రూ.5 లక్షలతో వాటర్ ట్యాంకుకు మరమ్మతు పనులను గురువారం ప్రారంభించారు. ఆయా పనులకు కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం కొబ్బరికాయ కొట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేసేందుకు మండల పరిషత్ నుంచి విడుదలైన రూ.5 లక్షలతో మరమ్మతు పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జె.రాంబాబు, సొసైటీ అధ్యక్షులు కోట తాతబ్బాయి పాల్గొన్నారు.

సామర్లకోటలో శిక్షణ ఇస్తున్న ఎఒ మురళీధర్

తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

ప్రజాశక్తి - గండేపల్లి, సామర్లకోట

గండేపల్లి మండలం యల్లమిల్లిలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ డిఆర్ సిఎంఎఒ డి.సంజయ్ పాల్గొని మాట్లాడారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అనే నినాదంతో నిర్వహిస్తున్న పొలం బడి కార్యక్రమం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. పొలంబడి కార్యక్రమంలో రైతులు పాల్గొని వ్యవసాయ అధికారుల సూచనలపై అవగాహన తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ పి.చంద్రమౌళి, ఎల్లమిల్లి సిఎం, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే సామర్లకోట మండలం ఉండూరులో జిఎపి పొలంబడిపై ఆర్‌ఎస్‌కె సిబ్బంది, రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి వంగపండు మురళీధర్ మాట్లాడుతూ విత్తన శుద్ధి ఏవిధంగా చేపట్టాలో రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. కేజీ వరి విత్తనాలకు ఎనిమిది గ్రాముల సుడోమనాస్తో విత్తన శుద్ధి చేయడం వల్ల తక్కువ పెట్టుబడితో తెగుళ్లను అరికట్టవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పొలంబడి రైతులు, ఎఇఒలు శాంతి, రూప, విఎఎ భవిత పాల్గొన్నారు.

గన్‌మెన్లతో మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మ

వర్మకు గన్‌మెన్‌ల కేటాయింపు

ప్రజాశక్తి - పిఠాపురం

పిఠాపురం నియోజవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్, టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్.వర్మకు భద్రత కల్పిస్తూ ప్రభుత్వం అధికారికంగా ఇద్దరు గన్‌మెన్లను కేటాయించింది. గురువారం గన్‌మెన్లు విధుల్లో చేరారు. తమ నాయకుడికి భద్రత కల్పిస్తూ గన్‌మెన్లను కేటాయించడంపై టిడిపి శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి తమ నాయకుడికి సరైన గుర్తింపు, గౌరవం దక్కలేదని, ఎంఎల్‌సి ఇస్తామని అధిష్టానం హామీ ఇచ్చినా అది నెరవేరకపోవడంతో టిడిపి శ్రేణుల్లో అసంతృప్తి నెలకొంది. నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాల్లో సైతం టిడిపి శ్రేణులు తమకు తగిన ప్రాధాన్యం లేదంటూ నిరాశకు లోనవుతున్న తరుణంలో గన్‌మెన్‌లు విధుల్లో చేరడంతో తమ నాయకుడికి క్యాబినెట్ హోదా ఖాయం అంటూ టిడిపి శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అక్షర ఆలయం – అక్షరం ఆయుధం...
అక్షరం ఆశయం – అక్షర అక్షయం...
అక్షరాలు సేద్యం చేస్తున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ అవుతు రామిరెడ్డి, ముప్పిడి సుబ్బారెడ్డి మెమోరియల్
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
గోపాలపురం, తూ॥గో॥జిల్లా
మరియు ఉపాధ్యాయులు
పి.వి.కనక పద్మ
ప్రధానోపాధ్యాయురాలు

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి– రాజమహేంద్రవరం ప్రతినిధి

ప్రజాశక్తి పత్రిక ప్రచురించిన ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచికను తూర్పు గోదావరి జిల్లా డిఇఒ కె.వాసుదేవ రావు తన కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక సంచికను ప్రచురించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని జిల్లాలో 82 మందికి పురస్కారం అందజేస్తున్నామని తెలిపారు. మరో ముగ్గురు ఉపాధ్యాయులకు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు లభించాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్ దిలీప్‌కుమార్, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ బి.శ్రీనివాసాచారి, సిబ్బంది జె.రవీంద్రనాథ్, కె.సీతాపతి, వీరబాబు, జి.నాగభూషణం పాల్గొన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి – రాజమహేంద్రవరం

ఎస్‌కెవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎంవిఎం. సుబ్రహ్మణ్యం 2025వ సంవత్సరానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. సెప్టెంబర్ 5న ఆనం కళా కేంద్రంలో జరిగే జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల బహుమతి ప్రదాన కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన సుబ్రహ్మణ్యం ను డిఇఒ కది వాసుదేవరావు, డిఐ బి.దిలీప్ కుమార్, స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ ఎస్.రవికుమార్, పాఠశాల కరస్పాండెంట్ వి.పద్మజ, ఉపాధ్యాయులు అభినందించారు.

మళ్లీ పెరుగుతున్న వరద

ప్రజాశక్తి – కొవ్వూరు

గోదావరి వరద మళ్లీ పెరుగుతుంది. గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ధవళేశ్వరం ఆనకట్ట వద్ద 10.50 అడుగులు ఉన్న నీటిమట్టం క్రమంగా పెరుగుతూ రాత్రి 8 గంటలకు 11.30 అడుగులకు చేరింది. కొవ్వూరు గోష్పాద క్షేత్రం స్నానఘట్టం ఇంకా వరద ముంపు లోనే ఉంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి 9,23,621 క్యూసెక్కుల నీటిని దిగువకు విడిచి పెడుతున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని మూడు డెల్టాలకు సాగునీటి అవసరాల నిమిత్తం 12,200 క్యూసెక్కులను వదులుతున్నారు. భద్రాచలంలో ఉదయం స్వల్పంగా పెరిగిన నీటిమట్టం మళ్ళీ క్రమంగా తగ్గుతుంది. దీంతో శుక్రవారం సాయంత్రం వరకు వరద ఉధృతి కొనసాగే సూచనలు ఉన్నాయని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరి వరదల నేపథ్యంలో గడిచిన 20 రోజుల నుంచి నదిలో ఇసుక తవ్వకాలు పూర్తిగా నిలిచిపోయాయి. ఎక్కడి పడవలో అక్కడే నిలిచిపోవడంతో పర్వ కార్మికులు ఉపాధి కోల్పోయి ఏమైనా ఇబ్బందులను చవి చూస్తున్నారు. పడవల సాయంతో నడిచే రాంపులు తెచ్చుకోవడానికి మరో రెండు రోజులు పట్టే అవకాశం ఉంది.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయ లోకానికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి అభిమాని
సీతంపేట, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
చిట్యాల, గోపాలపురం మండలం
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు
యడ్ల సత్యనారాయణమూర్తి
ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, గున్నేపల్లి అగ్రహారం – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, ఎం.ఆర్.కాలనీ, నడిపూడి – జి.వెంకటేశ్వరరావు (జి.వి.), హెచ్.ఎం.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, మామిడితోట, గున్నేపల్లి అగ్రహారం – ప్రధానోపాధ్యాయురాలు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, నక్కావారి పేట, బండారులంక – కె.వి.మురళీకృష్ణ, హెచ్.ఎం., జి.కె.సత్యనారాయణ, ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, ఇందుపల్లి (మెయిన్) – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, నడిపూడి మెయిన్ – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, భట్నపాలెం, ఇందుపల్లి – కె.వి.ఎన్.గౌడ్, హెచ్.ఎం., పి.నాగ భాను, ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల, పాలగుమ్మి – ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు అభినందనలతో...
ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీమతి B.S.A.లక్ష్మి, SGT, ఎంపిపిపి స్కూల్, నెం-2 వెస్ట్ గానుగూడెం
శ్రీ K.పూర్ణచంద్రరెడ్డి, SGT, ఎంపిపిపి స్కూల్, నెం-2 గాడాల
శ్రీ B.వెంకట్రావు, S.A (Social), జడ్.పి.హెచ్.ఎస్. మధురపూడి
శ్రీ బొర్రా గోపీమూర్తి, Teachers MLC
UTF
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తోటి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
నేడు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకుంటున్న ఉపాధ్యాయులందరికీ మా అభినందనలు...
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కోరుకొండ మండల శాఖ
అధ్యక్ష / ప్రధాన కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
విద్యను నేర్పి విజ్ఞానం, వివేకం నింపిన నాగరికత నేర్పించి, మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువను పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపిన తోటి ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ...
తాండ్ర శ్యాంసుందర్
గెజిటెడ్ హెడ్‌మాస్టర్
శ్రీ తోట గోపాలకృష్ణ మునిసిపల్ హైస్కూల్
సామర్లకోట

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
అమలాపురం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, పితానివారిపాలెం, కరక్కాయపేట, కామనగరువు – ఎ.వి.సత్యప్రియ, హెచ్.ఎం., ఎ.రోజారాణి, ఎస్.జి.టి.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, నెం.1 రంగాపురం (పెదపేట), సమనస – ఎం.ఉమా రాజరాజేశ్వరి, హెచ్.ఎం.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, మెండువారి పేట, కామనగరువు – వి.సుజాత, హెచ్.ఎం.,
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, తాడిగుంట మెరక, పేరూరు – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, (SW) పేరూరు, లంక తోట – ప్రధానోపాధ్యాయురాలు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, తోట్లపాలెం, పేరూరు – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల, గౌతమి నగర్, పేరూరు – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, వన్నె చింతలపూడి (సమనస) జి.నాగ సత్యనారాయణ, రాజపత్ర – ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకొని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల
పెద్దాపురం, గోపాలపురం మండలం, తూ॥గో॥జిల్లా
ఉపాధ్యాయులు:
◆ పి.రత్నమణి ◆ ఎస్.రాజశేఖర్
◆ సిహెచ్.రాజు ◆ సిహెచ్.బాలు మహేంద్ర
కాకి పోశియ్య
ప్రధానోపాధ్యాయులు



ఉత్తమ ఉపాధ్యాయునిగా పిల్లి శ్రీనివాస్‌మూర్తి

చాగల్లు : జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా చాగల్లులోని ఇందిరమ్మకాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం పిల్లి శ్రీనివాసమూర్తి ఎంపికయ్యారు. పాఠశాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి, ఎన్‌రోల్‌మెంట్ పెంపునకు, గుణాత్మక విద్యను అందిస్తునందుకు ఆయనకు ఈ అవార్డు దక్కింది.



రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయినిగా రాజరాజేశ్వరి

ప్రజాశక్తి - మండపేట

మండపేట మండలం ద్వారపూడి జడ్‌పి బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం బత్తిన రాజరాజేశ్వరి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయురాలి అవార్డుకు ఎంపికయ్యారు. లీప్ యాప్ పని తీరు ఆధారంగా ఆమెకు ఈ అవార్డు దక్కింది. గతంలోనూ ఆమె జిల్లా స్థాయిలో బెస్ట్ స్కూల్ అవార్డును ముఖ్యమంత్రి చేతులు మీదుగా అందుకున్నారు. ఆమెకు అవార్డు దక్కడం పట్ల మండపేట మండల విద్యా శాఖాధికారులు నాయుడు రామచంద్రరావు, సోమిరెడ్డి, జిల్లా అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షులు గంటి స్వామి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు అభినందనలు తెలిపారు.

కుమార్‌కు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి -మండపేట

మండపేట వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పని చేస్తున్న ఇ.సమర్పణకుమార్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో శుక్రవారం జరిగే ఉపాధ్యాయ దినోత్సవంలో ఆయన ఈ అవార్డు అందు కోను న్నారు. ఆయనకు అవార్డు రావడంపై మండపేట, జడ్‌పి బాలికల హైస్కూల్ ప్రధానో పాధ్యా యులు ముంగర వెంకటరాజు, పోలిశెట్టి సత్తిరాజు, భూషణం, హైస్కూల్ పీడీలు నాగేశ్వరరావు, ఈవీవీ సత్యనారాయణ, రిటైర్డ్ హెచ్‌ఎం గెడా శ్రీనివాసరావు తదితరులు గురువారం హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

మామిడికుదురులో ముగ్గురికి...

ప్రజాశక్తి - మామిడికుదురు

మట్టా నాగరాజు

రమాభాయ్

మామిడికుదురు మండలం పరిధిలో ముగ్గురు ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక య్యారని ఎంఇఒ లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు మామిడికుదురు హై స్కూల్ అసిస్టెంట్ మట్టా నాగరాజు, పాశర్లపూడి లంక హైస్కూల్ ఇంగ్లీష్ అసిస్టెంట్ దొమ్మేటి శ్రీరామకృష్ణ, మొగలికుదురు మోడల్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం బత్తుల రమాబాయిలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగే కార్యక్రమంలో మంత్రి, జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి చేతుల మీదుగా వారు ఈ అవార్డులను అందుకోనున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

శ్రీరామకృష్ణ

చింతారావుకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

ప్రజాశక్తి - కాట్రేనికోన

మండల పరిధిలో చెయ్యేరు గ్రామ పంచాయతీ శివారు రాయుడుపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడుగా పనిచేస్తున్న గొలకోటి చినచింతారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన 25 ఏళ్లుగా ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నారు.కాట్రేనికోన మండలంలో 21 ఏళ్లుగా ఉపాధ్యాయునిగా కొనసాగుతూ ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారు. ఆయనకు అవార్డు రావడం పట్ల మండల విద్యాశాఖ అధికారులు ఎం.వెంకటరమణ, ఎన్.కృష్ణమోహన్, సర్పంచ్‌లు గొలకోటి దొరబాబు, చెల్లి సురేష్, సిఆర్‌ఎంటిలు గిడ్డి శ్రీనివాస్, కొప్పిశెట్టి నాగ భూషణం, మంత్రిపగడ శ్రీనివాస్, పాము రవికుమార్, ఇసుకపట్ల నళిని, కార్యాలయ సిబ్బంది, యూనియన్ నాయకులు, తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కమిషన్ డైరెక్టర్‌గా కూచిపూడి

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం దూబచర్లకు చెందిన కూచిపూడి ఉదయభాస్కర్‌రావు స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కమిషన్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం స్వచ్ఛ ఆంధ్ర కమిషన్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, గోపాలపురం ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మీరా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి

ఉపాధ్యాయ దినోత్సవ ప్రత్యేక అనుబంధం

తూర్పుగోదావరి, కాకినాడ
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలు

5 సెప్టెంబరు 2025
8 పేజీలు
Advt.feature

ఉపాధ్యాయులపై ఒత్తిడి

జాతీయ విద్యాహక్కు చట్టం ప్రకారం ఉపాధ్యాయుడు బోధనా విధులు మాత్రమే నిర్వహించాలి. కాని అనేక బోధనేతర విధులను ప్రభుత్వాలు ఉపాధ్యాయులకు అప్పగిస్తున్నాయి. ముఖ్యంగా యాప్‌ల భారం ఉపాధ్యాయుడిని భోదనా విధులకు దూరం చేసింది. ఇంటర్నెట్ సరిగ్గా లేని వేలాది గ్రామాల్లో ఉపాధ్యాయులు యాప్‌లతో కుస్తీ పట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీటితో పాటు నాటి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ తనిఖీల పేరుతో చేసిన హడావుడి ఉపాధ్యాయులను తీవ్ర ఆందోళనకు ఒత్తిడికి గురిచేసింది. తెలుగుదేశం నాయకత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చిన కొద్ది రోజుల్లోనే జిఒ 117ను రద్దు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ హామీ ఇచ్చినా తీవ్ర తాత్సారం చేశారు. పైగా సర్దుబాటు పేరుతో ఉపాధ్యాయులకు నూతన సమస్యలు ఉత్పన్నమయ్యాయి.





గురువులే... మార్గదర్శకులు

ఆదియుగం నుంచి ఆధునిక యుగం వరకు ఆయనే రుషి.. జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు... సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు... ఆయనెవరో కాదు మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత స్థానం గురువులకు ఇచ్చారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్
5 సెప్టెంబర్ 1888

3

మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు చేర్పించండి...
గుడ్ షెపర్డ్ రోజ్‌లెనీ (ఇ.మీ.) స్కూల్
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సంస్థ
నర్సరీ నుండి 7వ తరగతి వరకు
నరేంద్రపట్నం - జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
స్కూల్ ప్రత్యేకతలు:
◆ అతి తక్కువ ఫీజులు, ఎక్కువ సదుపాయాలు
◆ అర్హత, అనుభవం గల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు
◆ విశాలమైన తరగతి గదులు మరియు చక్కటి ఫర్నీచర్
◆ నిరంతరం మినరల్ వాటర్ సదుపాయం
◆ విశాలమైన ఆట స్థలం ◆ ఆహ్లాదకరమైన వాతావరణం
◆ శబ్ద కాలుష్యం లేని ప్రశాంత వాతావరణం
◆ దూరప్రాంత విద్యార్థులకు టాట మేజిక్ వ్యాన్స్ సౌకర్యం కలదు
◆ ఇప్పటివరకు మా స్కూలు నుండి ఎ.పి. రెసిడెన్షియల్ ద్వారా 59 మంది విద్యార్థులు సెలెక్ట్ అయినారు.
ఈ సంవత్సరం నుండి ప్లే స్కూల్ ప్రారంభం
ఈ సంవత్సరం నుండి UKG నుండి కంప్యూటర్ క్లాసులు ప్రారంభం

బస్ సౌకర్యం కలదు
Admissions are in progress
కరస్పాండెంట్
ఆర్.ఎం.వి.ప్రసాద్
M.A., B.Ed.,
సెల్: 9912106785, 9942106785, 980733999

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...

ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి
సెక్రటరీ & కరస్పాండెంట్
గాయత్రి విద్యా సంస్థలు

గాయత్రి ఇంగ్లీషు మీడియం స్కూల్
కానవరం, రాజానగరం మండలం
Nursery to X
ఫోన్: 81434 38343
గాయత్రి దేవి జూనియర్ కాలేజ్
కానవరం, రాజానగరం మండలం
M.P.C., Bi.P.C., C.E.C., M.E.C.
ఫోన్: 81434 38343
సృజన ఇంగ్లీషు మీడియం స్కూల్
పంచాయితీ దగ్గర, కోరుకొండ
Nursery to X
ఫోన్: 95422 47111, 95422 37111

శ్రీ ఆదిత్య
ఇంగ్లీషు మీడియం స్కూల్
మామిడాడ, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
సెల్: 83419 49469, 74168 41566
LKG to 7th Class
◆ అతితక్కువ ఫీజులు, ఎక్కువ సదుపాయాలు
◆ అర్హత, అనుభవం కలిగిన యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు
◆ విశాలమైన తరగతి గదులు మరియు చక్కని ఫర్నీచర్
◆ విశాలమైన ఆటస్థలం, చెత్త, కాలుష్యం లేని ప్రశాంత వాతావరణం
◆ దూరప్రాంత విద్యార్థులకు టాటా మ్యాజిక్ వ్యాన్ సదుపాయం
◆ నవోదయ కోచింగ్‌కు ప్రత్యేకమైన శిక్షణ ఇవ్వబడును

జి.లక్ష్మణ్
హెచ్.ఎం.,

సిహెచ్.రాము
ప్రిన్సిపాల్
Admissions are in progress
టాటా మ్యాజిక్ సదుపాయం

ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాల

కోరాడ శ్రీనివాస్, హెచ్ఎం

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం మండలంలోని దివాన్ చెరువు ప్రాంతానికి చెందిన పిఎం శ్రీ ఎస్‌డిఎస్ఎం జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్ ప్రయివేటు పాఠశాలలకు దీటుగా నిలుస్తోంది. క్రమశిక్షణకు మారుపేరుగా ఉన్న ఈ పాఠశాలలో 11 మంది ఉపాధ్యాయుల సారథ్యంలో 241 మంది విద్యార్థులు ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకూ విద్యాభ్యాసం కొనసాగిస్తున్నారు. హెచ్ఎం కోరాడ శ్రీనివాస్ మిగిలిన ఉపాధ్యాయుల సమిష్టి కృషితో విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నారు. ఈ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఉండడంతో విద్యార్థుల ప్రతి ఒక్కరు ఆసక్తి చూపుతున్నారు. ఈ పాఠశాలలో విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి బోధనను అందిస్తున్నారు. విద్యార్థులకు పూరిస్థాయిలో ఇంటర్నెట్ సౌకర్యం ఉంది. ఐఎఫ్‌పి ప్యానెల్‌లో విద్యార్థులకు విద్యా బోధన చేస్తున్నారు. పాఠశాల చుట్టూ ప్రహరీ, కిచెన్, ఎలక్ట్రిఫికేషన్‌తో పాటు పరిశుభ్రమైన టాయిలెట్స్, పాఠశాల విద్యార్థులకు ఫిల్టర్ వాటర్ అందిస్తున్నారు. పూర్తిస్థాయిలో మౌలిక వసతులను కల్పించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. ప్రతి రోజూ నాణ్యతను పరిశీలించడం జరుగుతుందని ప్రతి విద్యార్థి భోజనం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని హెచ్ఎం తెలిపారు. ప్రతి విద్యార్థి స్కూల్లోనే భోజనం చేస్తున్నారన్నారు.

స్కౌట్ అండ్ గైడ్స్ విద్యార్థులతో హెచ్ఎం తదితరులు

పాఠశాల ముఖద్వారం

పాఠశాలలో కెమిస్ట్రీ ల్యాబ్ అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు వాటిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేందుకు అవకాశం ఉందన్నారు. త్వరలో బోటనీ, జువాలజీ ల్యాబ్ లను కూడా అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు చేపట్టామన్నారు. పాఠశాలలో 6వేల పుస్తకాలతో ప్రత్యేకంగా లైబ్రరీని ఏర్పాటు చేశామని తెలిపారు. విద్యతో పాటూ ఆటల్లోనూ తర్ఫీదు ఇస్తున్నామన్నారు. ఫిజికల్ డైరెక్టర్ ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఇండోర్ గేమ్స్ హాలులో క్యారమ్స్, చెస్ వంటి వాటిని ఆడుకోవడానికి ఏర్పాటు చేశారు.

ఒకేషనల్ కోర్సులో 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు విద్యార్థులు ప్రత్యేక స్కిల్స్‌ను పెంపొందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఆటోమోటివ్, బ్యాంకింగ్ రంగాలతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులకు ఒకేషనల్ కోర్సు సర్టిఫికెట్ అందిస్తున్నామన్నారు. స్పెషల్ క్రాఫ్ట్ కోర్సును విద్యార్థులకు అందిస్తున్నామన్నారు. కుట్లు, అల్లికలు వంటివి నేర్పిస్తున్నామన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్‌లో 34 మంది బాలికలు, 26 మంది బాలురు చేరారన్నారు. ప్రతి విద్యార్థికి ఐడెంటి కార్డులు ఇచ్చామని, విద్యార్థులకు మీటింగ్ ఏర్పాటు చేసుకునేందుకు హాలు కూడా ఉందన్నారు

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు

బివి.సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - పిఠాపురం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా నిలిచారు పిఠాపురం మండలం మాధవపురం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బివి.సుబ్రహ్మణ్యం. ఆయన స్వగ్రామం గొల్లప్రోలు మండలం, తాటిపర్తి గ్రామం. ప్రస్తుతం పిఠాపురం పట్టణంలో స్థిరపడ్డారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్చడం, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం, వెనుక బడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపడం, పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందివ్వడం, సకాలంలో బడికి వెళ్ళడం వృత్తి పట్ల అంకిత భావం ఆయన లక్షణాలు. అంతేకాకుండా సమయం కుదినప్పుడు ప్రజల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంచేందుకు జన విజ్ఞాన వేదిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

ఆయన తొలిసారిగా 1996 అక్టోబర్ 31న ఐ.పోలవరం మండలం కేసనకుర్రు గ్రామంలో పనిచేశారు. తరువాత తొండంగి మండలం పంపాదిపేట, రావికంపాడు పాఠశాలలో విధులు నిర్వహించారు. 2009లో పిఠాపురం మండలంలోని రాపర్తి, వెల్దుర్తి, విరవ పాఠశాలల్లో పనిచేసి ఉద్యోగోన్నతిపై విరవాడ కొత్తూరు పాఠశాలలో చేరారు. రేషనైలేజేషన్‌లో భాగంగా ఏజెన్సీలో గంగవరం మండలంలో రెండేళ్ల పాటు పనిచేశారు. పస్తుతం మాధవపురం గ్రామంలో పి ఎస్ హెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్నారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక ఇవ్వడం పట్ల పలువురు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రానున్న కాలంలో మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తున్నారు.

ప్రగతి పథంలో కడియం జడ్‌పి ఉన్నత పాఠశాల

ప్రజాశక్తి-కడియం

కడియంలో 1965లో స్థాపించిన శ్రీ ఆనం వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేడు అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడుస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి.సత్యనారాయణ తెలిపారు. ప్రభుత్వం, దాతల సహకారంతో పాఠశాల అన్ని విధాలుగా మండలంలో ప్రథమ స్థానంలో నిలుస్తుందన్నారు. ఇటీవల ఈ పాఠశాల పిఎం శ్రీ పాఠశాల జాబితాలో చోటు దక్కించుకుందన్నారు. దీంతో అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలిపారు. ఇటీవల కాలంలో గ్రౌండ్ లెవెలింగ్, ఆట స్థలం, కోర్టుల నిర్మాణం, బడి తోట నిమిత్తం రూ.5లక్షలు వినియోగించామన్నారు. అలాగే మరో రూ.5లక్షల విలువ చేసే ఆర్‌ఓ ప్లాంట్ పాఠశాలకు వచ్చిందని తెలిపారు. పిఎంశ్రీ నిధుల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి రూ.50 వేలు, అలాగే సైన్స్ ల్యాబ్ నిమిత్తం రూ.23 లక్షలు రానున్నాయని తెలిపారు. పాఠశాల ప్లస్‌గా కొనసాగుతూ 2021, 22లో జూనియర్ ఇంటర్ తరగతులు ప్రారంభించామన్నారు. ఇప్పటికి రెండు బ్యాచ్‌లు చదువు పూర్తి చేసుకుని, మంచి ఫలితాలు సాధించాయన్నారు. ప్రస్తుతం కాలేజీలో 65 మంది బాలికలు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలు చదువుతున్నారని తెలిపారు. ఇక హైస్కూల్ విషయానికి వస్తే 735 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. దాతల సహకారంతో కళావేదిక, భోజనశాల, అలాగే 200 మంది విద్యార్థులు కూర్చునే బెంచీలు సేకరించిచామన్నారు. 9 కెవి సామర్థ్యం గల సోలార్ ప్లాంట్‌ను సిఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేశామని, దీంతో పాఠశాలకు మెరుగైన విద్యుత్ అందుతుందన్నారు. నాబార్డ్ నిధులతో అదనపు తరగతి గదులు నిర్మాణం, పాఠశాల విద్యుదీకరణ జరిగిందని తెలిపారు. మూడు సంవత్సరాలుగా ట్రిపుల్‌ఐటీకి ఐదుగురు విద్యార్థులు, అలాగే 10 మంది ఎన్‌ఎంఎంఎస్‌కి ఎంపిక అయ్యారని తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో రాష్ట్ర విజేతలుగా పాఠశాల విద్యార్థులు నిలిచి జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారన్నారు. ఇటీవల కాలంలో జిల్లా స్కౌట్ గైడ్స్ వారం రోజులు శిక్షణా తరగతులు పాఠశాలలో విజయవంతంగా నిర్వహించామన్నారు. దాతల సహకారం, ప్రభుత్వ నిధులతో పాఠశాల అన్ని విధాలుగా ముందుంటుందని, కష్టపడి పనిచేసే ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. పాఠశాల ప్లస్‌గా కొనసాగుతున్నందున మండలంలో ఇంటర్ చదివే అమ్మాయిలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పాఠశాల భవనం

అప్పటి ప్రధాని నెహ్రూతో సర్వేపల్లి రాధాకృష్ణన్

గురువులే మార్గదర్శకులు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ఒక దేశం యొక్క భవిష్యత్తు ఆ దేశంలోని పిల్లల చేతుల్లోనే ఉంటుంది. భారతదేశ గమ్యాన్ని రూపొందించే భవిష్యత్తు నాయకులుగా వారిని మలచగలిగే శక్తి ఒక్క గురువులకే ఉంది. మన కెరీర్‌లో మన విజయాల్లో కీలక భూమిక పోషించేది వారే. మంచి వ్యక్తిగా, సమాజంలో మెరుగైన సభ్యుడిగా దేశానికి ఆదర్శవంతమైన పౌరునిగా మారడానికి వారు మనకు సహాయం చేస్తారు. ఏ విద్యార్థి అయినా ప్రయోజకుడు కావాలంటే వారి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకం. విద్యార్థుల జీవితాల్లో విజ్ఞానమనే వెలుగులు నింపేవారే ఉపాధ్యాయులు. విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించడానికి అన్ని విధాలుగా ప్రోత్సహించి ముందుకు నడిపించడంతో పాటు భావి పౌరులుగా తీర్చిదిద్దుతారు. భారత మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి అయిన డాక్టర్ సర్వేపల్లి రాధాకష్ణన్ పుట్టినరోజును పురస్కరిం చుకుని ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయుల దినోత్సవాన్ని జరుపు కుంటారు. ప్రేమ, ఆప్యాయతలకు చిహ్నంగా నిలిచే గురువు విద్యార్థుల కలలను నిజం చేసే ప్రత్యక్ష దైవంగా చెప్ప వచ్చు. ఒక గురువు బాధ్యత సమాజంపైనే తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. గురువు జాతీయ నిర్మాణకర్త కాబట్టి కర్తవ్య నిర్వహణలో ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటారు.

సర్వేపల్లి రాధాకృష్ణ 1888లో తమిళనాడులోని ఓ మధ్య తరగతి కుటుంబంలో పుట్టారు. మద్రాస్ యూనివర్శిటీలో ఎంఎ(ఫిలాసఫీ) వరకూ

తరువాయి 7లో..



ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
పిఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల
అనాతవరం, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు...
ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
◆ కెమిస్ట్రీ ల్యాబ్ ◆ ఒకేషనల్ విద్య ◆ ప్లే గ్రౌండ్ స్కౌట్ అండ్ గైడ్స్ ◆ విద్యార్థులందరికీ తల్లికి వందనం ◆ ప్రత్యేక శ్రద్ధతో కిచెన్ గార్డెన్ నిర్వహణ ◆ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
పిఎం శ్రీ జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల
ముమ్మిడివరం, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ శుభాకాంక్షలు...
ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
◆ కెమిస్ట్రీ ల్యాబ్ ◆ ఒకేషనల్ విద్య ◆ ప్లే గ్రౌండ్ స్కౌట్ అండ్ గైడ్స్ ◆ విద్యార్థులందరికీ తల్లికి వందనం ◆ ప్రత్యేక శ్రద్ధతో కిచెన్ గార్డెన్ నిర్వహణ ◆ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం ◆ బయాలజీ ల్యాబ్ ◆ కంప్యూటర్ కోర్సులు ◆ బ్యూటీ అర్ వెల్‌నెస్ కోర్సులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
గొల్లలగుంట గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
◆ డిజిటల్ క్లాసులు మరియు విరుట్చవల్ తరగతులు
◆ శాస్త్రీయ దృక్పథంతో సృజనాత్మకంగా బోధించడం మా ప్రత్యేకత
◆ అన్ని తరగతులకు ఉదయం మరియు సాయంత్రం ఒక గంట ప్రత్యేక మరియు రెమిడియల్ తరగతులు
◆ విద్యార్థులలో క్రీడా నైపుణ్యాన్ని గుర్తించి వారిని క్రీడాకారులుగా తీర్చిదిద్దడం
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు ఎ.ధర్మరాజు, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షతో... ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు
డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ శుభాకాంక్షలు...

జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మాధవరాయుడుపాలెం, కడియం
జి.ప్రమీళరాణి, G.H.M.,
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షతో... ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ శుభాకాంక్షలు...
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
పాలచర్ల, రాజానగరం మండలం

జి.సీతారామయ్య G.H.M.,
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అత్యుత్తమ సమాజ నిర్మాణం కోసం అలుపెరుగని దీక్షతో... ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ లక్ష్మీనరసింహ
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
రాజవోలు, రాజమండ్రి రూరల్

బి.కరుణ G.H.M.,
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

విద్యార్థుల భవితకు దిక్సూచి ఆర్ట్స్ కళాశాల

170 ఏళ్లుగా అప్రహిత ప్రస్థానం
ఎందరో ప్రముఖులను అందించిన విద్యాసంస్థ

1853లో పాఠశాలగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి నేడు అత్యున్నతమైన నాక్ ఎప్లస్ గ్రేడ్‌ను పొందిన కళాశాలగా, వేలమంది విద్యార్థుల కలల చిరునామాగా ఎదిగింది రాజమహేంద్రవరంలోని ప్రభుత్వ ఆర్ట్స్(అటానమస్) కళాశాల. ప్రస్తుతం 46 ఎకరాల సువిశాల ప్రాంగణంలో 40 ప్రయోగశాలలతో, పలు ప్రముఖ సంస్థల అవగాహన ఒప్పందాలతో అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ప్రస్తుతం కళాశాలలో 39 డిగ్రీ కోర్సులు, 14 పీజీ కోర్సులు అనేక సర్టిఫికెట్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం కళాశాలలో 6వేల మందికి పైగా విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. నిబద్ధత, అంకితభావం కలిగిన 204 మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కళాశాలకు వెన్నుముకగా నిలిచారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సిసిలను నిర్వహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలను సైతం సాధిస్తోంది.

170 ఏళ్ల ప్రస్థానం...

ఆర్ట్స్ కళాశాలకు 170 ఏళ్ల చరిత్ర ఉంది. ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న ఆంధ్రప్రదేశ్‌లోని అత్యున్నతమైన అపురూప కళాశాల ఇది. భారత రాష్ట్రపతిగా సేవలందించిన సర్వేపల్లి రాధాకృష్ణ, సంఘసంస్కరణకు నడుం బిగించిన కందుకూరి వీరేశలింగం, జాతీయోద్యమంలో ఆంగ్లేయుల తుపాకులకు ఎదురుగా గుండెను నిలిపిన టంగుటూరి ప్రకాశం పంతులు వంటి మహనీయులు నడిచిన నేల ఇది. సమాజంలో బోధక శక్తిగా సంస్కరణలకు ఆలంబనగా స్వాతంత్రోద్యమ సారథిగా నిరంతర చైతన్య పతాకంగా కొనసాగిన చరిత్ర ఈ కళాశాలది.

1853లో జిల్లా పాఠశాలగా ప్రారంభమైన కళాశాల 170 సంవత్సరాల కాలగమనంలో అనేక మైలురాళ్లను దాటింది. 1868లో ఉన్నత పాఠశాలగా 1873లో కళాశాలగా 1926లో ఆంధ్ర విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలగా రూపాంతరం చెందింది. 1971లో పీజీ ప్రోగ్రాంలను మొదటిసారిగా ప్రవేశపెట్టారు. 2000లో స్వయంప్రతిపత్తి హోదాను పొందింది. 2004లో నాక్-ఎ గ్రేడ్‌ని పొందింది. 2005లో ఆంధ్ర విశ్వవిద్యాలయం అనుబంధ పరిశోధన కేంద్రంగా గుర్తింపు తెచ్చుకొని 2011లో మరలా నాక్‌లో ఎగ్రేడ్ సాధించింది. 2017లో స్వయంప్రతిపత్తి హోదాను 2020 వరకు కొనసాగించారు. 2016లో యుజిసిచే కాలేజ్ విత్ పొటెన్షియల్ ఫర్ ఎక్సలెన్స్ హోదాను పొందింది. 2019లో నాక్ ఎ గ్రేడ్‌ను పొంది మరల 2020లో నాక్ ఎప్లస్ గ్రేడ్‌ను సాధించిది. ఎన్ఐఆర్ఎఫ్. ర్యాంకింగ్‌లో 100 నుంచి 150 బ్యాండ్‌లో స్థానం సంపాదించింది. ఎన్ లిస్ట్ వినియోగంలో వరుసగా రెండుసార్లు ప్రథమ స్థానాన్ని పొందింది. 2023లో కళాశాల ఉన్నత విద్యాశాఖ వారిచే రాష్ట్రస్థాయిలో వివిధ విభాగాలలో 19 అవార్డులు పొంది రోలింగ్ షీల్డ్‌ను చేజిక్కించుకుంది.

పూర్వ విద్యార్థుల సహకారం

కళాశాల చరిత్రలో మరొక గొప్ప అంశం కళాశాల పూర్వ విద్యార్థులు. వీరిని ఈ కళాశాల సంపదని వర్ణించవచ్చు. పూర్వ విద్యార్థులను బట్టి ఈ కళాశాలను గుర్తించిన సందర్భాలు కూడా లేకపోలేదు. జాతీయ స్ఫూర్తిని నింపి అనేకమంది నాయకులను తయారు చేసింది ఈ కళాశాల. భారత అత్యున్నత సర్వీసులైన అధికారులను సమాజానికి సేవకులుగా అందించింది. దేశంలో న్యాయంవంతాలుగా సేవలందించిన వారు సైతం ఈ కళాశాలలో విద్యార్థులుగా తిరిగిన వారే. అంతే కాదు ఎంతోమంది కళామతల్లి ముద్దుబిడ్డలని, సాహితీవేత్తలను తయారు చేసింది ఈ కళాశాల బోధక శక్తి.

ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు, ప్రముఖ చిత్రకారుడు అడవి బాపిరాజు, మద్రాస్ ప్రెసిడెన్సీ ముఖ్యమంత్రి కెవి.రెడ్డినాయుడు, మాజీ రాష్ట్రపతి వివి.గిరి తండ్రి వరాహగిరి చౌదరిపంతులు, కేంద్ర రక్షణ శాఖ మాజీ మంత్రి వికె.కృష్ణ మీనన్, సుప్రీంకోర్డు మాజీ ప్రధాన న్యాయమూర్తి కోకా సుబ్బారావు, ప్రముఖ రచయిత భమిడిపాటి రామేశ్వరరావు, స్వాతంత్ర్య సమరయోధుడు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, సివి.రామన్‌తో కలిసి పనిచేసిన సూరి భగవంతం, వైద్య శాస్త్ర వేత్త ఎల్లాప్రగడ సుబ్బారావు, సినీనటుడు చంద్రమోహన్ తదితరులు ఈ కళాశాల పూర్వ విద్యార్థులే.

నాణ్యమైన విద్య, నైపుణ్యాలకు నిలయం

అత్యున్నత నాణ్యతా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్యకు నిలయం ఆర్ట్స్ కళాశాల. విద్య, ఆటలు, కళలు, నైపుణ్యాలు, వ్యాపార మెళకువలు, నాయకత్వ లక్షణాలు ఇలా విద్యార్థుల సంపూర్ణ వికాసానికి దోహదపడే విద్యాసంస్థ ఆర్ట్స్ కళాశాల. రాజమండ్రి ఆర్ట్స్ కళాశాలలో విద్యనభ్యసించడం ప్రతి విద్యార్థి కల. ఏ డిగ్రీ అయినా పర్వాలేదు ఆర్ట్స్ కళాశాలలో చదువుకునే అవకాశం వస్తే చాలు అనుకునే విద్యార్థులు ఉన్నారంటే కళాశాల ప్రాముఖ్యతను తెలుసుకోవచ్చు. 170 సంవత్సరాల నుంచి అనేక మైలురాళ్లను దాటుతూ, చారిత్రక విజయాలను సాధిస్తూ తన ప్రాముఖ్యతను నిలుపుకోవడమే దీనికి కారణం. ప్రతి సంవత్సరం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ సీట్ల కోసం ఉండే డిమాండే మా బోధనకు నిదర్శనం.

- డాక్టర్ ఆర్‌కె.రామచంద్ర, ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, రాజమహేంద్రవరం

కళాశాలలో కోర్సుల వివరాలు

బిఎ(ఎకనామిక్స్), బిఎ(హిస్టరీ), బిఎ (జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్), బిఎ (ఫిలాసఫీ), బిఎ(పొలిటికల్ సైన్స్), బిఎ(సైకాలజీ), బిఎ (రూరల్ డెవలప్‌మెంట్), బిఎ(సోషల్ వర్క్), బిఎ(స్పెషల్ ఇంగ్లిష్), బిఎ(స్పెషల్ తెలుగు).

బికామ్(కంప్యూటర్ అప్లికేషన్స్), బికామ్(అకౌంటింగ్ అండ్ ట్యాక్సేషన్)

బిఎస్‌సి(ఎనలిటికల్ కెమిస్ట్రీ), బిఎస్‌సి(ఆక్వా కల్చర్), బిఎస్‌సి(ఎఐ), బిఎస్‌సి(బయోటెక్నాలజీ), బిఎస్‌సి(బోటనీ), బిఎస్‌సి(కెమిస్ట్రీ), బిఎస్‌సి(కంప్యూటేషనల్ మ్యాథమెటిక్స్), బిఎస్‌సి(కంప్యూటర్ సైన్స్), బిఎస్‌సి(ఎలక్ట్రానిక్స్), బిఎస్‌సి(జాగ్రఫీ), బిఎస్‌సి(జియాలజీ), బిఎస్‌సి(మెటీరియల్ సైన్స్), బిఎస్‌సి(మ్యాథమెటిక్స్), బిఎస్‌సి(మైక్రోబయాలజీ), బిఎస్‌సి(ఆర్గానిక్ కెమిస్ట్రీ), బిఎస్‌సి(ఆర్గానిక్ ఫార్మింగ్), బిఎస్‌సి(ఫిజిక్స్), బిఎస్‌సి (రెన్యువబుల్ ఎనర్జీ మేనేజ్‌మెంట్), బిఎస్‌సి(స్టాటిస్టిక్స్), బిఎస్‌సి(జువాలజీ),

ఎఇడిపి కోర్సులు

బిఎ(టూరిజం అండ్ హాస్పిటాలిటీ), బి.కామ్ (రిటైల్ ఆపరేషన్స్), బి.కామ్(డిజిటల్ మార్కెటింగ్), బికామ్(లాజిస్టిక్స్ అండ్ మేనేజ్‌మెంట్), బి.కామ్(ఈవెంట్ మేనేజ్‌మెంట్), బి.కామ్ (ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), బిఎస్‌సి (ఫార్మాక్యూటికల్ కెమిస్ట్రీ)

పీజీ కోర్సుల వివరాలు

ఎంఎ(తెలుగు), ఎంఎ(ఇంగ్లీష్), ఎం.కామ్, ఎంఎస్‌సి (మ్యాథమెటిక్స్), ఎంఎస్‌సి(ఫిజిక్స్), ఎంఎస్‌సి(ఆర్గానిక్ కెమిస్ట్రీ), ఎంఎస్‌సి(ఫిజికల్ కెమిస్ట్రీ), ఎంఎస్‌సి(బోటనీ), ఎంఎస్‌సి(జువాలజీ), ఎంఎస్‌సి(కంప్యూటర్ సైన్స్), ఎంఎస్‌సి(ఆక్వా కల్చర్), ఎంఎస్‌సి(జియాలాజీ), ఎంఎ(ఎకనామిక్స్), ఎంఎ(పొలిటికల్ సైన్స్)

విద్యార్థుల భవిష్యత్తు ప్రణాళికల రచన

1. ఎన్‌సిసి ఎన్ఎస్ఎస్ ద్వారా రక్షణ రంగంలో ఉద్యోగావకాశాలు
2. క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ద్వారా ఏటా 700 మందికిపైగా ఉద్యోగాలు
3. పోటీ పరీక్షలకు అర్థమేటిక్, రీజనింగ్‌లలో శిక్షణ కోసం ఎంఒయు
4. పీజీ, పిహెచ్‌డి పోటీ పరీక్షలకు శిక్షణ
5. జాతీయ, అంతర్జాతీయ స్థాయి స్టూడెంట్ ఎక్స్ఛేంజి ప్రోగ్రామ్‌లు
6. జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థలతో అకాడమిక్, రీసెర్చ్ కొలాబొరేషన్ ఎంఒయులు
7. సిఐఐఇ ద్వారా వివిధ హస్తకళ నైపుణ్యాలపై శిక్షణ
8. ఏడు ఇంటర్న్‌షిప్, ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు

సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు

విజయపథంలో గాయత్రి విద్యాసంస్థ

వివివిఎస్ఎన్.మూర్తి
కరస్పాండెంట్

వి.దేవీబంగారం
ప్రిన్సిపల్,అకడమిక్ డైరెక్టర్

ప్రజాశక్తి - రాజానగరం

సాధారణ విద్యార్థులతో అసాధారణ విజయాలు సాధిస్తూ విజయపదంలో దూసుకుపోతుంది రాజానగరంలోని గాయత్రి విద్యాసంస్థ అంటున్నారు కరస్పాండెంట్ వివివిఎస్ఎన్.మూర్తి. ఇటీవల విడుదలైన పరీక్షా ఫలితాలే దీనికి నిదర్శనం అంటున్నారు. విద్యాసంస్థ సాధించిన విజయాలు, విద్యాసంస్థ ప్రత్యేకతపై ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు.

రాజానగరం మండలం కానవరంలో 2014లో తమ విద్యాసంస్థను 60 మంది విద్యార్థులతో నర్సరీ నుంచి ఇంటర్ వరకూ తరగతులు ప్రారంభించామని తెలిపారు. అప్పటి నుంచి దినదిన ప్రవర్ధమానంగా విజయపథంలో దూసుకొచ్చిందన్నారు. ప్రస్తుతం 2,213 మంది విద్యార్థులు, 155 మంది అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందితో తమ విద్యాసంస్థ నడుస్తుందన్నారు. ఈ లెక్కలే తమ విద్యాసంస్థలో అందుతున్న నాణ్యమైన విద్యకు నిదర్శనమన్నారు. చాలామంది తల్లిదండ్రులు లక్షలాది రూపాయలు ఫీజులు కట్టి కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదివిస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఎక్కడా తగ్గకుండా అతి తక్కువ ఫీజులతో తమ విద్యాసంస్థ దశాబ్దానికిపైగా ఉత్తమ విజయాలు సాధించడం అందరూ చూశారన్నారు. ఈ ఏడాది సీనియర్ ఇంటర్ బైపిసి విభాగంలో తమ విద్యార్థి 1000 మార్కులకు 989 మార్కులు సాధించి రాష్ట్రంలోనే 4వ స్థానంలో నిలిచాడన్నారు. ఇది తమ సంస్థకు గర్వకారణమన్నారు. తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపక బృందం సహకారంతోనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.

తమ విద్యాసంస్థలో ఒత్తిడి లేని విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఆట పాటలతో పాటూ పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల టాలెంట్‌ను బట్టి ఆ రంగంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి రాష్ట్ర స్థాయి వరకు తీసుకు వెళుతున్నామన్నారు. తరగతిలో ఒకరో ఇద్దరో కాకుండా అందరికీ మంచి మార్కులు తీసుకు రావడమే ధ్యేయంగా బోధన అందిస్తున్నామన్నారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నామని తెలిపారు. గ్రామంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన విద్యార్థులు కూడా తమ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. దూర ప్రాంత విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించామన్నారు. సమీపంలోని 54 ప్రాంతాల నుంచి తమ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్నారన్నారు. వీరి కోసం 18 బస్సులను ఏర్పాటు చేశామన్నారు. సుశిక్షితులైన డ్రైవర్లను నియమించామని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన, తల్లిదండ్రులు లేని పిల్లలు 100 మందికి పైగా ఉచితంగా విద్యను అందిస్తున్నామన్నారు. పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించిన మరో వంద మందిని ఉచితంగా చదివిస్తున్నామన్నారు.

ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇచ్చి ప్రోత్సహిస్తున్నామన్నారు. మూడేళ్లుగా ఐఐటి ఫౌండేషన్ కోర్సులు అందిస్తున్నామన్నారు. వీటిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థులకు ఆ తర్వాత సంవత్సరం ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. ఈ ఏడాది కూడా ప్రతి తరగతి నుంచి ఒక విద్యార్థికి ఉచిత విద్యను అందిస్తున్నామన్నారు. ఎంసెట్, నీట్, ఐఐటిలో విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్నామన్నారు. ప్రతి అంశంపై విద్యార్థి పట్టు సాధించేలా 'యువ నిర్మాణ సదస్సు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వివిధ రంగాల్లో నిపుణులను తీసుకొచ్చి అతిథి ఉపన్యాసాలు ఇప్పిస్తున్నామని వారు తెలిపారు. ఇప్పటి వరకు రాజకీయ రంగం నుంచి మాజీ ఎంఎల్‌ఎ పెందుర్తి వెంకటేష్, విద్యారంగం నుంచి నన్నయ యూనివర్సిటీ పూర్వపు విసి ముత్యాల నాయుడు, కళా రంగం నుంచి యాక్టర్ డాక్టర్ భద్రం, రవాణా రంగం నుంచి సిరి ఆనంద్, అగ్నిమాపక రంగం నుంచి ఫైర్ ఆఫీసర్, పోలీసు శాఖ నుంచి పలువురి అధికారులను తీసుకొచ్చి విద్యార్థులకు ఆయా రంగాలపై అవగాహన కల్పించామన్నారు.

గురువులే మార్గదర్శకులు

(3వ పేజీ తరువాయి)

చదువుకున్నారు. పీజీ పూర్తి చేసిన తరువాత భారతీయ తత్వశాస్త్రంపై అనేక రచనలు చేశారు. ఎన్నో వ్యాసాలు రాశారు. దాంతో ఆయనెంతో పేరు ప్రఖ్యాతులను సొంతం చేసుకున్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన సంవత్సరం 1974లో డాక్టర్ రాధాకృష్ణన్ యునెస్కోలో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. అసాధారణ తెలివి తేటలు, క్రమశిక్షణ, నిబద్ధత కారణంగా ఆయన్ని ఎన్నో పదవులు వరించాయి. విద్యార్థుల కోసం భవిష్యత్తు తరాల కోసం ఆయన చాలా పాటు పడ్డారు. ఒక టీచర్‌గా సర్వేపల్లి రాధా కృష్ణన్ విద్యార్థుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. విద్యార్థులు అతనిని అమితంగా అభిమానించారు. విద్యా ర్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ అంటే ఎంత అభిమానం ఉండేదో తెలుసుకోవాలంటే మైసూర్ మహారాజ కాలేజీలో జరిగిన సంఘట గురించి తెలుసుకోవాలి.

ఆయన కొంతకాలం పాటు మైసూర్‌లోని మహారాజా కళాశాలలో రాధాకృష్ణన్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. అయితే ఆ కాలేజీ నుంచి ఆయన బదిలీ అయ్యారు. ఆ సమయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు విద్యార్థులు మరిచిపోలేని విధంగా వీడ్కోలు తెలియజేశారు. మొదట ఓ గుర్రంపై ఆయన్ని ఊరేగించాలని అనుకున్నారు. దానికి సర్వేపల్లిని బలవంతంగా ఒప్పించారు. అయితే ఆ సమయానికి గుర్రం కనిపించలేదు. ఆ గుర్రం ఎటో వెళ్లపోయింది. అప్పుడు విద్యార్థులు ఆయన్ని తమ భుజాలపై ఊరేగింపుగా రైల్వేస్టేషన్ వరకూ తీసుకెళ్లారు. అంతగా విద్యార్థులు సర్వేపల్లిని ఇష్టపడ్డారు. ఒక గురువుగా విద్యార్థుల పట్ల ఆయన అంత ప్రేమతో ఉండేవారు. అందుకే సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజైన సెప్టెంబర్ 5వ తేదీని టీచర్స్ డేగా నిర్వహించుకుంటారు. ఈ సందర్భంగా గురువులను సత్కరించుకుంటారు. ప్రభుత్వం ఏటా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ఇచ్చి గురువులను గౌరవిస్తుంది.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
బడి, బాధ్యత భవిష్యత్తుని పరిచయం చేసిన
మా గురువులకి... ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి శ్రేయోభిలాషి
ప్రతాప్‌నగర్, కాకినాడ

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో.
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
కడియం మండల శాఖ
అధ్యాపక వృత్తి నుండి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన గొప్ప తత్వవేత్త డా॥సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తోటి ఉపాధ్యాయులందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శభాకాంక్షలు తెలుపుతూ...,
కె.లక్ష్మణకుమార్ - గౌరవ అధ్యక్షులు
వి.వి.యస్.యన్.శాస్త్రి - అధ్యక్షులు
ఎ.దొరబాబు - సహ అధ్యక్షులు
శ్రీమతి యమ్.వనజ - సహ అధ్యక్షురాలు
బి.అబ్బాయి - ప్రధాన కార్యదర్శి
వి.హనుమంతరావు - కోశాధికారి
కార్యదర్శులు: ♦ శ్రీమతి జి.స్వర్ణకుమారి ♦ సిహెచ్.వీరభద్రరావు ♦ పి.వి.వి.గోపాలకృష్ణ ♦ పి.గంగరాజు ♦ బి.నాగేశ్వరరావు ♦ డి.మల్లిఖార్జునరావు, ♦ శ్రీమతి యమ్.బ్యూలా రత్నం ♦ కె.సుబ్బారావు ♦ ఎ.వి.నరసింహమూర్తి
జిల్లా కౌన్సిలర్లు: ♦ యమ్.యన్.ఫ్లోరెన్స్ ♦ శ్రీమతి కె.కల్పన ♦ బి.ఆనంద విజయకుమార్ ♦ వై.సూరిబాబు ♦ బి.వీరప్రకాష్ ♦ యమ్.విష్ణుప్రసాద్
♦ డి.వి.వీరభద్రరావు, మండల ఆడిట్ కన్వీనర్
♦ ఇ.వి.వి.ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, మండల బాధ్యులు, జిల్లా కోశాధికారి
♦ శ్రీమతి యన్.అనిత, రాష్ట్ర కౌన్సిలర్ ♦ కె.రమేష్‌బాబు, జిల్లా కార్యదర్శి

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
రవీంద్ర
ప్రైమరీ హైస్కూల్ (ఇంగ్లీషుమీడియం)
ముమ్మిడివరం, సెల్: 9701556668, 9000441234
(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన విద్యాసంస్థ)
L.K.G. to X Class
కుమ్మర్ల వీధి శివారు, తిల్లమ్మ చెరువు, గ్రంధి వారి తోట, ముమ్మిడివరం
ఉన్నత విలువలతో, అత్యుత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ఉత్తమమైన వ్యక్తిని తయారుచేయటమే విద్య పరమార్థం...
ఉత్తమ క్రమశిక్షణతో రేపటి పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ఇట్లు
రవీంద్ర మేనేజ్‌మెంట్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
మోడల్ ప్రైమరీ స్కూల్
ఇంద్రపాలెం, కాకినాడ రూరల్ మండలం
♦ పిల్లలందరికీ తల్లికి వందనం అందజేత
♦ డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం అందజేస్తున్నాము
♦ ప్రత్యేక శ్రద్ధతో కిచెన్, గార్డెన్ నిర్వహణ
♦ మన బడి - మన భవిష్యత్తు
♦ ప్రభుత్వం ద్వారా మౌళిక సదుపాయాల కల్పన
చిత్తూలూరి శ్రీనివాసరావు
PS H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల
మామిడాడ గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
♦ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే అత్యుత్తమ విద్యాబోధన
♦ 100% ఇంగ్లీషు మీడియం, ఒత్తిడి లేని విద్యా విధానం
♦ ప్రనతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు స్మార్ట్ టివి ద్వారా బోధన
♦ విద్యార్థులందరికీ తల్లికి వందనం వర్తింపు ♦ నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనం
♦ 3 జతల యూనిఫాం, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు
మురమళ్ళ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
నరేంద్రపట్నం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
♦ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులచే అత్యుత్తమ విద్యాబోధన
♦ 100% ఇంగ్లీషు మీడియం, ఒత్తిడి లేని విద్యా విధానం
♦ ప్రనతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు స్మార్ట్ టివి ద్వారా బోధన
♦ విద్యార్థులందరికీ తల్లికి వందనం వర్తింపు ♦ నాణ్యమైన, రుచికరమైన మధ్యాహ్నం భోజనం
♦ 3 జతల యూనిఫాం, ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు
ఐ.రాజగోపాల్, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
అత్యుత్తమ క్రమశిక్షణతో విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ వాణి హైస్కూల్
కాట్రేనికోన, కాట్రేనికోన మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9949751281, 9701134281
2025 SSC ఫలితాలలో 100% ఉత్తీర్ణత (అన్ని 'A' గ్రేడ్)తో పాటు షైనింగ్ స్టార్‌తో శ్రీ వాణి చిన్నారుల విజయకేతనం
LKG to X Class
గత 40% నుండి 100% సాధిస్తున్న విద్యాసంస్థ 'శ్రీ వాణి'
టి.సుబ్బారావు, M.Sc., B.Ed., ప్రిన్సిపాల్
టి.సత్యవతి దేవి, B.Sc., B.Ed., వైస్ ప్రిన్సిపాల్

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
విద్యను నేర్పి విజ్ఞానం, వివేకం నింపిన నాగరికత నేర్పించి మన జీవితానికి అర్థం తెలిపి, మనకు విలువను పెంచి మన జీవితంలో మానవత్వపు వెలుగులు నింపిన ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు
జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల
అయినాపురం, ముమ్మిడివరం మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా

పోటీ పరీక్షల్లో అగ్రగామి ఎస్‌విఎస్

సైనిక్, నవోదయ ఫలితాల్లో విజయభ దుందుభి

డాక్టర్ రమేష్, కరస్పాండెంట్

జాతీయ సైనిక పోటీ పరీక్షల్లో విజయ ఢంకా మోగిస్తున్నారు ఎస్‌విఎస్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు. నేటి బాలలే రేపటి పౌరులు, అన్న నినాదంతో చిన్నతనంలోనే జాతీయ పోటీ పరీక్షలలను అవలోకనం చేసుకుని దేశంలోనే పేరెన్నిక గన్న జాతీయ సైనిక్, నవోదయ, రాష్ట్రీయ మిలిటరీ స్కూల్, ఇండియన్ మిలిటరీ కాలేజీ) డెహ్రాడూన్‌లో ప్రవేశం పొందేలా శిక్షణను ఇచ్చి తయారు చేస్తున్న ఏకైక సంస్థగా శ్రీ విశ్వాసాయి సైనిక్ అకాడమీ పేరు పొందింది. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.రమేష్ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చారు. ఆయన విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే సాగింది. ఉన్నత విద్య ఎంబిఎ విశాఖపట్నంలో, ఎంఎ ఇంగ్లీష్ ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలో, ఎల్‌ఎల్‌బి స్థానిక రాజమండ్రి జిఎస్‌కెఎం లా కళాశాలలో పూర్తి చేశారు. చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ (ఎన్‌జిఒ)లో అందిస్తున్న విశేష సేవలకు 2021లో సెయింట్ పాల్స్ థియోలాజికల్ యూనివర్సిటీ బెంగళూర్ వారు గౌరవ డాక్టరేట్‌ను కూడా ఆయనకు ప్రదానం చేశారు. 2014లో ఆయన రైల్వే ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఉపాధ్యాయ వృత్తిపై మక్కువతో ఆయన ఆ ఉద్యోగాన్ని త్యజించారు. 2015 అక్టోబర్ 23న కోచింగ్ సెంటర్ ప్రారంభించారు. ప్రారంభించిన మొదటి సంవత్సరం నుంచి అంచెలంచెలుగా ఎదుగుతూ దేశంలోనే పేరెన్నికగన్న రాష్ట్రీయ ఇండియన్ మిలిటరీ కాలేజ్ డెహ్రాడూన్‌లో ఇద్దరు విద్యార్థులు, సిమ్లా మిలిటరీ స్కూల్లో ఒకరు, దక్షిణాది రాష్ట్రాల్లో గల సైనిక్ స్కూళ్లలో అనేక మంది ఎస్‌విఎస్ విద్యార్థులు ఉండటం విశేషం. 2023-24 సంవత్సరంలో 273/300 మార్కులతో అమరావతి నగర్ సైనిక్ స్కూల్‌కి సత్తారు ఊహ ఎంపిక కావటం విశేషం. ఇప్పటి వరకు దేశంలో గల భువనేశ్వర్, ఝార్ఖండ్, కపుర్తల, కొడగు కర్ణాటక, గుజరాత్ లలో గల సైనిక్ స్కూళ్లలో తమ విద్యార్థులు మొత్తంగా 120 మంది ఉండడం విశేషం. విద్యార్థి దశలోనే నవోదయ, సైనిక్ స్కూల్ కోసం విద్యార్థులకు, వారి తల్లిదండ్రులు అవగాహన కల్పించి, పరీక్షా విధానం పట్ల పూర్తి అవగాహన కలిగేలా చేసి విజయానికి దారి చూపే విధంగా తయారు చేస్తున్నారు.

ఎస్‌విఎస్‌తో ఉజ్వల భవిష్యత్తు కు నాంది

2024-25లో 30 మందికి 14 మంది దేశంలోనే పెరుగన్న కోరుకొండ సైనిక్ స్కూల్, కలికిరి సైనిక్ స్కూల్ స్కు ఎంపికయ్యారు. 2023-24 విద్యా సంవత్సరంలో 24 మందికి 11 సైనిక్ అమరావతి నగర్(తమిళనాడు), కపుర్తల (పంజాబ్), రాయిపూర్, వికాస సైనిక్ స్కూల్ తుత్తికుడి- తమిళనాడు, పెద్దాపురం, పెదవేగి నవోదయాలకు ఏడుగురు ఎన్నికయ్యారు.

:: కోచింగ్ సెంటర్ విజయాలు, ప్రత్యేకతలు ::

2024-25లో 13, 2023-24లో 11, 2021-22లో 10 సైనిక్ సీట్లు కైవసం
2021-22లో రాష్ట్రానికి ఉన్న ఒకే ఒక ఆర్ఐఎంసి సీటు కైవసం, నవోదయ విద్యాలయానికి 38 మందికి 17 మంది ఎంపిక
విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాల నిర్వహణ, అనుభవజ్ఞులైన అధ్యాపకులతో విద్యా బోధన
సైనిక్, నవోదయ స్టూడెంట్స్, టీచర్స్ ద్వారా గైడెన్స్, కౌన్సెలింగ్
డెయిలీ, వీక్లీ టెస్ట్‌ల నిర్వహణ, ఉచితంగా స్టడీ మెటీరియల్ అందించడం
మిలిటరీ స్కూల్‌కి ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూ తరగతులు ఉచితంగా నిర్వహణ.
పేద విద్యార్థులకు ఫీజులో మినహాయింపు, అనాథ పిల్లలకు ఉచిత శిక్షణ

లీలాచంద్ర

మణిదీప్

ప్రణీత్

సాత్విక్

చాలా ఆనందంగా ఉంది

ఎస్‌విఎస్‌లో శిక్షణ పొంది అనుకున్న లక్ష్యాన్ని సాధించడం పట్ల చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు చెబుతున్నారు. తాను 400లకు 348మార్కులు సాధించి మొదటి కౌన్సెలింగ్‌లోనే కోరుకొండ సైనిక్ స్కూల్లో 9వ తరగతిలో చేరానని విద్యార్థి లీలచంద్ర తెలిపారు. కలికిరి సైనిక్ స్కూల్‌కు ఎంపికవ్వడానకి కారణం ఎస్‌విఎస్ కరస్పాండెంట్ డాక్టర్ రమేష్ సార్, అధ్యాపక బృందమేనని విద్యార్థులు ప్రణీత్, మణిదీప్, సాత్విక్ తెలిపారు. కరస్పాండెంట్ డాక్టర్ రమేష్ సపోర్ట్ మరువ లేనిది అని విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ బడిలో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని కాకినాడ రూరల్ కొవ్వాడ జడ్‌పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె.సుగంధి తెలిపారు. నిష్ణాతులైన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మెరుగైన బోధన అందుతుందన్నారు. విశాలమైన తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ఆట స్థలం అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో తమ పాఠశాల విద్యార్థిని 587 మార్కులు సాధించిందన్నారు. 500 మార్కులు పైబడి 10 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఎన్ఎంఎంఎస్‌కి ముగ్గురు ఎంపికయ్యారన్నారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ చదువుల్లో రాణించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలోనే ఈ హైస్కూల్లో ఈ విద్యా సంవత్సరంలో అడ్మిషన్ల శాతం కూడా పెరిగిందన్నారు. మధ్యాహ్న భోజనం పథకాన్ని సక్రమంగా అమలయ్యేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్, బ్యాగులు, బూట్లు వంటివి ప్రభుత్వమే ఉచితంగా అందిస్తుందన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకుని పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
దుళ్ల, కడియం మండలం
పి.సంధ్యారాణి, G.H.M., మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
కొవ్వాడ, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా
ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కె.సుగంధి, G.H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మామిడాడ గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు ఆర్.అప్పారావు, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
నరేంద్రపురం, రాజానగరం మండలం
బి.శ్రీనివాసరావు G.H.M.,
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయులపై ఒత్తిడి



మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అంటూ తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులకు సమాజంలో గౌరవ స్థానం ఇచ్చారు. ప్రాచీన కాలం నుంచి ఇప్పటి వరకూ సామాజిక ఉపాధ్యాయులు సమాజాన్ని అధ్యయనం చేసి సమాజ పురోగతికి దోహదపడ్డారు. గౌతమ బుద్ధుడు, సోక్రటీస్, ప్లేటో, అరిస్టాటిల్, సావిత్రీభాయ్‌పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్, గాంధీ మొదలైన వారందరూ సామాజిక ఉపాధ్యాయులే. ఆధునిక యుగంలో విద్య మనిషి విజ్ఞానానికి పురోగమనానికి దోహదపడింది. కొత్త సంస్కరణలు, జ్ఞాన విస్తరణ, నూతన తాత్విక దృక్పథాలు, ఆధునిక ప్రజాస్వామిక ధోరణలు, స్వేచ్ఛ-సమానత్వం-సౌభ్రాతృత్వం నినాదాలు విద్యారంగంలో ఎన్నో మార్పులు తెచ్చాయి. ఈ మార్పులన్నింటిలో తరగతి గది, ఉపాధ్యాయుడు కీలక పాత్ర పోషించారు. ఆధునిక భారత దేశంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి ఎంతో మంది ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రభావితం చేశారు. అందువల్ల డాక్టర్ రాధాకృష్ణన్ జన్మదినోత్సవాన్ని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించారు.

విద్యారంగం - ఆర్థిక సంస్కరణలు

భారత స్వాతంత్ర్యం తరువాత అమల్లోకి వచ్చిన రాజ్యాంగంలో 45వ నిబంధన ద్వారా ప్రభుత్వం అందరికీ ఉచిత విద్య అందించాలని చెప్పింది. 1950 నుంచి 1990 వరకూ భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో ఉన్నత పాఠశాల విద్య మొత్తం ప్రభుత్వమే నిర్వహిస్తూ ప్రజలకు అందించింది. 1947లో 16 విశ్వవిద్యాలయాలు ఉంటే 1990 నాటికి 400 విశ్వవిద్యాలయాలు ఏర్పడి, ప్రభుత్వ నిర్వహణలో, సామాజిక న్యాయంతో కొనసాగాయి. పాఠశాలలు జిల్ల పరిషత్, ఎయిడెడ్, మున్సిపల్‌గా ఏర్పడి అన్ని తరగతుల ప్రజలు వాటిలో చదువుకున్నారు. రిజర్వేషన్లు అమలు జరిగాయి. గ్రామంలోని పెద్ద కుటుంబాల వారు పేద కుటంబాల వారు ఒకే పాఠశాలలో చదువుకున్నారు.

కాని 1991లో ప్రారంభించిన ఆర్థిక సంస్కరణలు 'సరళీకరణ- ప్రవేటీకరణ- ప్రపంచీకరణ' భారతదేశంలో పెద్ద మార్పులు తెచ్చాయి. ఈ సంస్కరణలు అన్ని రంగాలపై ప్రభావాన్ని చూపించాలియ. విద్యారంగం గత మూడు దశాబ్దాల్లో కార్పొరేటీకరణ, ప్రయివేటీ కరణకు గురైంది. విద్య సరుకుగా మారిపోయింది. పరీక్షలు, గ్రేడ్లు, ర్యాంకులు, మార్కులు పరమావధిగా మారాయి. మధ్యతరగతి తలి దండ్రుల ఆకాంక్షలను ప్రపంచీకరణ విధానాలు పెంచేశాయి. విద్యారంగం సృజనాత్మకతను కోల్పోతూ ఉపాధే ప్రధాన అంశంగా మారిపోయింది. సామాజిక శాస్త్రాలు, విజ్ఞాన శాస్త్రాలు, మానవీయ శాస్త్రాలు ప్రాధాన్యతను కోల్పోయాయి. విద్యారంగ వినిమయ సంస్కృతి చుట్టూ ఆకాంక్షలు అల్లుకుపోయాయి. ఈ నేపథ్యంలో విద్యతో పాటు ఉపాధ్యాయుడు తన స్వేచ్ఛను కోల్పోయాడు.

స్వేచ్ఛ లేని ఉపాధ్యాయుడు

భారత జాతి భవిష్యత్తు 'తరగతి గది'లో నిక్షిప్తపై ఉందని కొఠారి కమిషన్ పేర్కొంది. ఒకప్పుడు ఆ తరగతి గదికి రాజు, రాణి ఉపాధ్యాయుడే. కాని ఇప్పుడు ఉపాధ్యాయుడు అస్వతంత్రుడు. సిలబస్ తయారీలో బోధనా పరికారాల తయారీలో అధ్యాపన పద్ధతుల్లో, పిల్లలకి అనుగుణంగా తరగతి గదిని మార్చుకోవడంలో పరిసరాలకు తగ్గట్లు ప్రతి దానిని రూపొందించుకోవడంలో ఉపాధ్యాయుడికి ఏమాత్రం స్వేచ్ఛ లేదు. ప్రస్తుతం ఉపాధ్యాయుడి కర్తవ్యం సిలబస్ పూర్తి చేయడమే. మార్కులు, గ్రేడ్లు గురించి నిరంతరం ఆలోచించడమే ఉపాధ్యాయుడి కర్తవ్యంగా మారిపోయింది. దీంతో ఉపాధ్యాయుడు తెలియకుండానే తన విద్యార్థులకు దూరమైపోతున్నాడు. ఈ మొత్తం ప్రక్రియలో వ్యాపార వినిమయ విలువలకు తప్ప, మానవీయ విలువలకు ఏ మాత్రం స్థానం లేకపోవడంతో ఉపాధ్యాయుడు క్రమంగా తన జీవ లక్షణాలన్నీ పోగొట్టుకుంటున్నాడు.

ఆంధ్రప్రదేశ్ విద్యారంగం- ఉపాధ్యాయులు

ఆర్థిక సంస్కరణల తరువాత విద్యారంగంలో కార్పొరేటీకరణ, ప్రయివేటీకరణ పెద్ద ఎత్తున జరిగిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమైనది. ఇప్పుడు రాష్ట్రంలోని పాఠశాలల్లో 74లక్షల మంది పిల్లలు చదువుతుంటే 37 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో, 37 లక్షల మంది ప్రయివేటు పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తున్నారు. రాష్ట్రంలో 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 1.80 లక్షల మంది ప్రభుత్వ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. కార్పొరేట్, ప్రయివేటు విద్యాసంస్థలు మార్కులు, గ్రేడ్లు, ర్యాంకులు ధ్యేయంగా పనిచేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారు. మంచి ఉపాధ్యాయులు కూడా పాఠాన్ని సృజనాత్మకంగా బోధించే పరిస్థితులు లేకుండా పోయాయి. సిలబస్ పూర్తి చేయడం, చదివించడమే ధ్యేయంగా మారిపోయింది. పేద పిల్లఉ మాత్రమే ఉన్న ప్రభుత్వ బడుల్లో ప్రతి దానికి ఉపాధ్యాయుడిని బాధ్యుడిగా చేస్తున్నారు.

సిలబస్ ఒత్తిళ్లు

రాష్ట్ర ప్రభుత్వం సిలబస్ విషయంలో నిర్దిష్టమైన వైఖరి అవలంబించలేదు. రాష్ట్రంలో గతంలో ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిలో 'స్టేట్ సిలబస్' ఉండేది. గత ప్రభుత్వం మొత్తం సిలబస్‌ను సిబిఎస్‌ఇగా మార్చివేసింది. 1000 పాఠశాలలను కేంద్ర సిబిఎస్ఇ బోర్డుకు అనుబంధం చేసింది. తరువాత ఐబి అనే సిలబస్‌ను ప్రవేశపెడతామని గత ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పుడు రాష్ట్రంలో వెయ్యి పాఠశాలలు సిబిఎస్ఇ బోర్డుకు అనుబంధమై వారి పరీక్షలు రాయాలి. మిగిలిన పాఠశాలలకు స్టేస్ పరీక్షల బోర్డు సిబిఎస్ఇ సిలబస్‌కు పరీక్షలు నిర్వహించాలి. సిబిఎస్‌సిలో సోషల్ వంటి సబ్జెక్టులకు సిలబస్ చాలా ఎక్కువ ఉంది. ఈ నేపథ్యంలో ఈ సిలబస్ పూర్తి చేయడానికి ఉపాధ్యాయులు తీవ్రమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ నిపుణలతో చర్చించి నిర్దిష్టమైన నిర్ణయాలు చేయాలి.

హామీలు నీటి మూటలు

ఎన్నికల సమయంలో కూటమి నేతలు ఉపాధ్యాయులకు పలు హామీలు ఇచ్చారు. తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని విస్మరించారు. గత సర్కారు విధానాలనే కొనసాగిస్తూ నానా ఇబ్బందులకు గురిచేస్తుంది. డిఎలు, ఐర్ వంటి హామీల అమలు చేసేందుకు ఎలాంటి ప్రయత్నాలు చేసిన దాఖలాలు లేవు. సిపిఎస్‌పై పెదవి విప్పన సంఘటనలూ ఎక్కడా లేవు. దీనిపై ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా పలు సంఘాల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నిరసనలు దిగారు. అధికారులకు వినతిపత్రాలు సైతం అందించారు. పిడిఎఫ్ ఎంఎల్‌సిలు మండలిలో ఉపాధ్యాయుల గళాన్ని సైతం వినిపించారు. అయినా నేటికీ కూటమి సర్కారులో ఎలాంటి కదలిక లేదు.

ప్రయివేటు రంగ ఉపాధ్యాయులు

ఆంధ్రప్రదేశ్ విద్యారంగంలో ప్రయివేటు పాఠశాలలు, కార్పొరేట్ పాఠశాలలు పెద్ద సంఖ్యలో విస్తరించాయి. ఎకనమిక్ అండ్ పొలిటికల్ వీక్లీలో వచ్చిన ఒక వ్యాసం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రయివేటు విద్యాసంస్థల వార్షిక టర్నోవర్ రూ.50వేల కోట్లు ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 20వేల ప్రయివేటు పాఠశాలల్లో 1.20లక్షల మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. వీరికి ఎటువంటి రక్షణ, సర్వీస్ నిబంధనలు లేవు. వేతనాలు అతితక్కువగా ఉండి తీవ్రమైన శ్రమ దోపిడీకి గురవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు సెలవులు ఇచ్చిన సమయాల్లో కూడా ప్రయివేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పనిచేయాల్సి పరిస్థితులు ఉన్నాయి. వార్షిక ఇంక్రిమెంటు ఇవ్వాలన్నా, ఉపాధ్యాయ ఉద్యోగంలో కొనసాగాలన్నా ఇంటింటికీ తిరిగి పిల్లలను తాను పనిచేసే పాఠశాలలో చేర్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో పిన చేసే ఉపాధ్యాయులకు బలమైన ఉపాధ్యాయ సంఘాలున్నాయి. ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు ఇంతవరకూ సంఘటితం కాలేకపోయారు. ప్రభుత్వాలు కూడా ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులు ప్రయోజనాల పరిరక్షణకు ఎటువంటి చర్యలు చేపట్టలేదు. ప్రయివేటు ఉపాధ్యాయులకు కనీసం గుర్తింప కార్డులు, హెల్త్ కార్డులు, పిఎఫ్ వంటి సౌకర్యాలు, వేతన భద్రత లాంటి సౌకర్యాలు చేపట్టాల్సిన అవసరం ఉంది. గతంలో జారీ చేసిన జిఓ నెం1ని కచ్చితంగా అమలు చేస్తే ప్రయివేటు ఉపాధ్యాయులకు కొంత మేలు జరగొచ్చు. ప్రయివేటు ఉపాధ్యాయుల సంక్షేమానికి ఒక బోర్డు కూడా ఏర్పాటు ఏస్తే బాగుంటుంది.

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, ఎపిజె అబ్దుల్ కలాం. సావిత్రీభాయ్‌పూలే వంటి వారిని స్మరించుకోవడమే కాదు. వారి ఆశయాలను ముదుకు తీసుకెళ్లే కృషి జరగాలి. జాతీయ విద్యా విధానం-2020 విద్యపై కేంద్ర ఆదిపత్యం పెరగడానికి, విద్యారంగ వ్యాపారీకరణకు మరింత దోహదపడుతుంది. దానిని అర్థం చేసుకుని వ్యతిరేకించాలి. ఆంధ్రప్రదేశ్‌లో విద్యారంగ సంస్కరణలకు కారణమైన 'సాల్ట్' వంటి ఒప్పందాలను ఉపాధ్యాయలు అర్థం చేసుకుని వ్యతిరేకించాలి. రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన విధంగా 'అందరికీ సమాన విద్య, శాస్త్రీయ విద్య' కోసం కృషి జరగాలి.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
గుణమున మిన్న గురువుకు సాటి ఇంకేముందన్నా..
లోకం తెలియని పసివాడెనా...
ఎం.పి.పి. మోడల్ ప్రైమరీ ఇంగ్లీషుమీడియం స్కూల్
కవలగొయ్యి, రాజమండ్రి రూరల్
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎం.రత్నం, H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల
ఇందిరా నగర్, మల్లిసాల గ్రామం, జగ్గంపేట మండలం
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు వి.పద్మావతి, ప్రధానోపాధ్యాయురాలు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
మల్లిసాల గ్రామం, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు భీశెట్టి నూకరాజు, ప్రధానోపాధ్యాయులు

స్నేహితులు ముగ్గురూ ఉపాధ్యాయులే...

చదువుకున్న పాఠశాలలోనే విధులు

ప్రజాశక్తి - జగ్గంపేట

స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్న పాట వీరికి అచ్చంగా సరిపోతుంది. ఒకే గ్రామానికి చెందిన ముగ్గురు స్నేహితులు ఉన్నత చదువులు చదివి ఉపాధ్యాయులయ్యారు. ఐతే వారిప్పుడు తాము విద్యాభ్యాసాన్ని ప్రారంభించిన పాఠశాలలోనే ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చెందిన ములికి రాఘవులు, అడబాల సత్యనారాయణమూర్తి, కూచిమంచి కమలాకర కామేశ్వరరావు అదే గ్రామ మండల ప్రజా పరిషత్ పాఠశాలలో 1973 నుంచి 79 సంవత్సరాల్లో 5వ తరగతి వరకు చదువుకున్నారు. ఆ క్రమంలోనే వారు ముగ్గురు స్నేహితులు అయ్యారు. అంతేకాదు ఒకే బెంచ్‌పై కూర్చునేవారు. అటువంటి ఆ ముగ్గురు వేర్వేరు పాఠశాలల్లో ఉన్నత చదువులు చదువుకుని ఉపాధ్యాయ వత్తిలో విధులను నిర్వర్తిస్తున్నారు. వారిలో రాఘవులు, సత్యనారాయణ మూర్తి 1995 సంవత్సరంలో ఉద్యోగాలు సాధించగా, కామేశ్వరరావు 1996లో ఉద్యోగంలో చేరారు. అలా విధులను నిర్వర్తిస్తూ 2025 బదిలీల్లో వారు ముగ్గురు ఒకే చోటకు వచ్చారు. ఆది వారు చదువుకున్నప్పటి ఎంపిపి స్కూల్‌గా ఉండి, ఇప్పుడు జిల్లా పరిషత్ హై స్కూల్‌గా మారిన పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో పనిచేసి గ్రామ విద్యార్థులకు బంగారుబాటలు వేయాలనే కృత నిశ్చయంతో ఇక్కడకు వచ్చామని తెలిపారు. తమ గ్రామ విద్యార్థులకు పాఠాలు చెప్పడం తమకు ఎంతో ఆనందంగా ఉందని ఆ ముగ్గురు స్నేహితులు చెబుతున్నారు. అలాగే టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి చదివిస్తూ అత్యధిక మార్కులు సాధించే విధంగా ప్రయత్నం చేస్తున్నామన్నారు.

ముగ్గురు ఉపాధ్యాయ మిత్రులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
గవర్నమెంట్ హైస్కూల్
ఏలేశ్వరం, కాకినాడ జిల్లా
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు ఎన్.లక్ష్మి తులసి, ప్రధానోపాధ్యాయురాలు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
పి.ఎం. శ్రీ ఎస్.డి.ఎస్.ఎం. జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
దివాన్‌చెరువు, రాజానగరం మండలం
కోరాడ శ్రీనివాస్ M.Sc., M.Phil, B.Ed., G.H.M.,
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు...
మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల
టీచర్ కాలనీ, జగ్గంపేట మండలం, కాకినాడ జిల్లా
ఫీజులెందుకు దండగ... ఇంగ్లీషు మీడియం బడి మనకు ఉండగా...
ఉపాధ్యాయులు మరియు ఎస్.ఎం.సి. కమిటీ సభ్యులు పి.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
మండల ప్రజాపరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల
హుకుంపేట, రాజమండ్రి రూరల్
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు టి.ఉషారాణి, P.S H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల
పిడింగొయ్యి, రాజమండ్రి రూరల్
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు ఎ.మునలయ్య, H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
రాజానగరం, రాజానగరం మండలం
మరియు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పి.నాగమణి, G.H.M.,

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
శ్రీ ఘంటా పున్నారావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల
బొమ్మూరు, రాజమండ్రి రూరల్
ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు
ఎం.నరసింహారెడ్డి M.Sc., B.Ed., G.Hm

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలతో...
జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల
చైతన్య నగర్, ఎం.ఆర్.పాలెం, కడియం మండలం
ఎం.వి.కె.కామేశ్వరి G.H.M.,